E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 128 (కాంప్లిమెంటరీ కాపీ) 9-3 - 2024 పేజీలు : 14

Digital Edition



## రాజ్యసభకు నామినేట్ అయిన సుధామూర్తి..

ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణీ సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధా మూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

భద్రకాళి అమ్మవారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం దర్శించుకు కున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## హర హర మహాదేవ్...
### తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభ

తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామిని దర్శించు కుంటున్నారు. అన్ని శివాలయాల్లో పంచాక్షరి మంత్రం మారుమోగు తోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని ఆ దేవదేవునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తున్నారు. తెలంగాణ లోని వేములవాడ రాజన్న ఆలయం, వేయిస్తంభాల గుడి, కొమురవెల్లి మల్లన్న ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం, పంచ రామ క్షేత్రం, కోటప్పకొండ ఆలయాలు భక్త జనసంద్రంగా మారాయి.

## ఓల్డ్ సిటీ మెట్రోతో అభివృద్ధి



### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెట్రోకు శంకుస్థాపన..

హైదరాబాద్,

సుమారు రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన పాతబస్తీ మెట్రో శంకుస్థాపన కార్యక్రమం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరిగింది. ఫరూక్ నగర్ బస్ డిపో వద్ద ఆయన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆయన వెంట ఎంపీ అసదుద్దీన్ తదితరులు ఉన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రోను పొడగించనున్నారు.

ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా ఈ రైలుమార్గంలో 5 మెట్రో స్టేషన్లు ఉంటాయి. దీనికి రూ.2 వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిర్మాణం పూర్తయితే సికింద్రాబాద్ నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా పాతబస్తీకి ప్రయాణం చేయొచ్చు. సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషిర్ గంజ్, ఫలక్ నుమా మెట్రో స్టేషన్లు ఉంటాయి. మత పరమైన నిర్మాణాలకు ఆటంకాలు సృష్టించకుండా మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన నిధుల్లో రూ.వెయ్యి కోట్లు స్థల సేకరణకే వెళ్తాయని అధికారులు చెబుతున్నారు. ఓల్డ్ సిటీ మెట్రో అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలు తీరడంతోపాటు పాతబస్తీ మరింత అభివృద్ధి దిశలో దూసుకుపోనుంది.



## ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

హైదరాబాద్

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పార్లమెంట్ ఎన్నికల తొలి జాబితాను శుక్రవారం విడుదల చేసింది. తెలంగాణ పార్లమెం ట్ ఎన్నికల తొలి జాబితాలో 4 అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. మహబూబాబాద్ - బలరాం నాయక్, నల్గొండ - కుందూరు రఘువీరారెడ్డి, చేవెళ్ల - సునీత మహేందర్ రెడ్డి, జహీరాబాద్ - సురేష్ షెట్కార్ లోక్ సభ ఎన్నికల బరిలో ఉన్నారు.



## పార్టీ మారడం లేదు.. స్పష్టం చేసిన మల్లారెడ్డి

వార్త 2లో



## మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటు: ఎమ్మెల్సీ కవిత

వార్త 2లో

## చిన్న పత్రికలకు చేయూత

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



వార్త 2లో

చిన్న పత్రికలతో పాటుజర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన పిదప తెలంగాణ చిన్న మధ్య తరహా దిన, మాస పత్రికల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి, బొకే అందించి సత్కరించారు. అనంతరం చిన్న పత్రికల సమస్యల పరిష్కారం కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి, గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదీనం, ప్రధాన కార్యదర్శి అహమ్మద్ అలీలతో కూడిన బృందం వినతి పత్రాన్ని సమర్పించారు.

## నిమ్స్ అభివృద్ధికి కృషి: దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,

నిమ్స్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్‌కు జాతీయస్థాయిలో బ్రాండ్ ఇమేజ్ ఉందని పేర్కొన్నారు. శుక్రవారం నిమ్స్‌లో నూతన ంగా నిర్మించిన డీఎస్ఏ, సీపీ ఆర్ ల్యాబ్‌లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిమ్స్‌కు బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. నిమ్స్ బ్రాండ్ కొనసాగేలా తనవంతు సహకారం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ, కాకతీయ, ఆసుపత్రితో పాటు నిమ్స్ ఆస్పత్రి ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని హెల్త్ డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపును రావడానికి కృషి చేస్తున్నారన్నారు.





వార్త 2లో

## పార్టీలో అవమానాలకు గురయ్యా

- అయినా ఎవరిపైనా ద్వేషం లేదు
- బండి సంజయ్ ఎమోషనల్

## డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచన మేరకే కాళేశ్వరంపై నిర్ణయం : మంత్రి



హైదరాబాద్,

డ్యామ్ సేఫ్టీ అధికారులు, నిపుణుల సూచన మేరకే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల విషయంల నిర్ణయం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ సాగునీటికి ఇబ్బందులు లేకుండా.. తాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# పార్టీ మారడం లేదు.. స్పష్టం చేసిన మల్లారెడ్డి

**హైదరాబాద్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి శుక్రవారం కలిశారు. మల్లారెడ్డితో పాటు ఆయన కుమారుడు భద్రారెడ్డి కూడా వెళ్లారు. లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని భద్రారెడ్డి కేటీఆర్‌కు తెలిపినట్లు సమాచారం. మరో వైపు గురువారం సీఎం రేవంత్ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలవడంపై మల్లారెడ్డి కేటీఆర్‌కు వివరణ ఇచ్చారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీ భవనాల కూల్చివేత అంశంపై కలిసినట్లు పేర్కొన్నారు. తాను పార్టీ మారడం లేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు. గత నెలలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి తన కుమారుడు భద్రారెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటు: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,**

అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని చెప్పారు. ప్రభుత్వ నియామకాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా హైదరాబాద్ ధర్నా చౌక్‌లో ఎమ్మెల్సీ కవిత దీక్షకు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేన్‌ను పెంచుకున్నామన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల విషయంలో మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో వ్యక్తిగతంగా చనిపోయిన ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేశాడని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారన్నారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులు పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకువెళ్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసున్నట్టు సీఎం రేవంత్ వ్యవహరిస్తారని చెప్పారు. మహిళలకు 33 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు.

# పార్టీలో అవమానాలకు గురయ్యా

## అయినా ఎవరిపైనా ద్వేషం లేదు

## బండి సంజయ్ ఎమోషనల్

**హైదరాబాద్,**

బీజేపీలో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎమోషనల్ అయ్యారు. పార్టీలోని కొందరు తనపై తప్పుడు కామెంట్లు చేసారన్నారు. తనకు ఎవరిపైనా కోపం లేదని.. పార్టీలో ఉంటూ పార్టీ కోసం పనిచేయకపోతే కన్న తల్లికి ద్రోహం చేసినట్లేనని వ్యాఖ్యానించారు.తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. పార్టీలో తాను కూడా అవమానాలకు గురైనట్లు చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న ప్రజాహిత యాత్రలో పాల్గొన్న ఆయన.. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు టిక్కెట్లు ఇవ్వాలని అన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే తాను ప్రశ్నిస్తానని వ్యాఖ్యనించారు. తనకు ఎటువంటి కల్మషం ఉండదని, ఎవరి మీద కోపం లేదని చెప్పారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం పనిచేయకపోతే కన్న తల్లికి ద్రోహం చేసినట్లేనని సంజయ్ అన్నారు. తనకు ఎవరితోనూ భేదాభిప్రాయాలు లేవని.. తన వల్లనే పార్టీ ఉందని ఎప్పుడు చెప్పలేదన్నారు. తాను ఉన్నా లేకున్నా.. పార్టీ ఉంటుందన్నారు. తమ నేతలపై కామెంట్లు చేసేంత సంస్కారహీనుడిని తాను కాదని అన్నారు. బీజేపీ పార్టీలో తాను కూడా ఎన్నో అవమానాలకు గురయ్యానని ఎమోషనల్ అయ్యారు. గతంలో పార్టీ నుంచి పోటీ చేసిన చాలా మంది పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# షీనా సీడ్స్ వారి ఆధ్వర్యంలో పాలకుర్తిలో ఉచిత మంచినీటి పంపిణీ

**రాయపర్తి(పాలకుర్తి)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పూజలకు అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తుల దాహార్తిని తీర్చడానికి షీనా సీడ్స్ హైదరాబాద్ వారు ప్రత్యేక స్టాల్ ఏర్పాటుచేసి భక్తులందరికీ ఉచిత మంచినీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షీనా సీడ్స్ వరంగల్ డిస్ట్రిబ్యూటర్ బాలకృష్ణ ట్రేడర్స్ అండ్ డీలర్స్ శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ ఇప్పగూడెం, కంపెనీ ఏ ఎస్ ఎం అబ్దుల్ రహీం రెహమాన్ ఎస్ఓ సుతారి రాజు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేందర్ యాదగిరి లు పాల్గొన్నారు



# చిన్న పత్రికలకు చేయూత

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,:**

చిన్న పత్రికలతో పాటుజర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన పిదప తెలంగాణ చిన్న మధ్య తరహా దిన, మాస పత్రికల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి, బొకే అందించి సత్కరించారు. అనంతరం చిన్న పత్రికల సమస్యల పరిష్కారం కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి, గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవాదీనం, ప్రధాన కార్యదర్శి అహమ్మద్ అలీలతో కూడిన బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. చిన్న పత్రికలకు చేయుత నందించాలని కోరారు.జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ,







గత కొంతకాలంగా చిన్న, మధ్య తరహా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ఆఫ్ గ్రేడ్ ప్రక్రియను తక్షణమే చేపట్టాలని, ఏడాదిన్నర కాలంగా ఆర్థిక శాఖలో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, దిన పత్రికలతో పాటు మ్యాగజైన్ లకు కూడా ప్రకటనలు జారీ చేసేలా తగు సూచనలు ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ అక్రిడిటేషన్ కార్డులు కల్గిన చిన్న మధ్య తరహా పత్రికల ఎడిటర్లు, జర్నలిస్టులకు హైదరాబాద్ లోనే ఇళ్ళ స్థలాలు, ఇళ్ళను కేటాయించేలా చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవరపు యాదయ్య , కోటగిరి చంద్ర శేఖర్, చిట్యాల శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి కొమ్మరాజు శ్రీనివాసులు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి మక్సుద్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సంధ్యాల విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అఫ్జల్ ఖాన్, జిల్లా కమిటీ సభ్యులు వీరెల్లి వెంకటరమణ, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యవర్గంలో మార్పులు**

తెలంగాణ చిన్న మధ్య తరహా దిన, మాస పత్రికల సంఘం రాష్ట్రఉపాధ్యక్షులుగా కోటగిరి చంద్ర శేఖర్, రాష్ట్ర కోశాధికారి కొమ్మరాజు శ్రీనివాసులు, నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఎండి మక్సుద్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల వెంకటయ్యలనునియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్ మాతంగి ప్రకటించారు. మిగిలిన కార్యవర్గం అంతా యధావిధిగా ఉంటుందన్నారు. సంఘ పటిష్ఠతకు మరింత కృషి చేయాలని ఆయన కోరారు.

# మహిళా సాధికారతకు స్ఫూర్తి, అంతర్జాతీయ మహిళాదినోత్సవం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## మహిళా శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళ దినోత్సవం : నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**రాయపర్తి (పాలకుర్తి)**

మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళలను సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే ఈ సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పడుకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి చాలా దూరం నుండి విచ్చేసిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ ఒక తల్లిగా లాలిస్తుంది స్త్రీ ఒక చెల్లిగా తోడుంటుంది స్త్రీ ఒక భార్యగా బాగోగులు చూస్తూ దాసిలా పనిచేస్తుంది.. కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుంది.. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఆడ పిల్లనమ్మా అంటూ దిగులు చెందకుండ ఆడ పులిలా ఈ లోకానికి నీవెంటో నిరూపించి తోటి మహిళల్లో వెలుగులు నింపుతూ నీవేంటో ఈ ప్రపంచానికి తెలియజెప్పలేని ఆమె మహిళలకు సూచించారు.ఒక్క మహిళగా అమ్మగా, సోదరిగా, భార్యగా, అమ్మమ్మగా%అ%ఇంకా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచుతుంది అందుకే మహిళను గౌరవిద్దాం. ఆమెకు ఏ కష్టం రాకుండా కాపాడుకుందాం అని అన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ పోలీస్ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్ లకు, పారిశుధ్య కార్మికులకు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్స్,పారిశుద్యకార్మికులుమహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.




# మేం చెప్పని పనులు కూడా చేశాం..

## ●మీరు చెప్పింది చేయండి

## ●మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



**సిద్దిపేట,**

పేదింటి ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక భరోసా కల్యాణ లక్ష్మి పథకం. నాడు కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 59జీవో పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో కేసీఆర్ ఎన్నికల హామీలో ఈ పథకాలు లేకున్నా మానవీయ కోణంలో స్పందించి ఈ పథకాలను అమలు చేసారన్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేం ఎన్నికల్లో చెప్పని పథకాన్ని అమలు చేసాం. మీరు ఎన్నికల్లో మాట ఇచ్చారు. మాట తప్పకుండా తులం బంగారం ఇవ్వాలన్నారు. అలాగే 59జీవో కింద పట్టా తీసుకోబోతున్న వారు మీ ఆస్తికి మీరు హక్కు దారులని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు.

# మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్



**అడవిదేవులపల్లి,**

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం సత్రశాల శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఆలయాలకు ఎంతో ప్రత్యేకత ఉంది ఈ ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా వచ్చే సంవత్సరంలోగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాలను అభివృద్ధి చేస్తా మాది పేదల ప్రభుత్వం మహిళా సంక్షేమమే మా ధ్యేయం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది త్వరలోనే వారికి వడ్డీలోని రుణాలు ఇస్తాం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాం అన్నారు వారి వెంట అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్ దశరథ్ హనుమయ్యా మోతీలాల్ బంగారు నాయక్ అశోక్ హరీష్ మరియు అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వడ్లకొండలో ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం....

## -పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ,**

జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో శ్రీ మద్వి రాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి-గోవింధమాంబ అమ్మ వారి కళ్యాణోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించు కున్నారు. అనంతరం నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు..కాగా ఆలయంకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యేపల్లా పులిహోర వడ్డించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు..



## మహిళలను ఘనంగా సన్మానించిన ఎమ్మార్వో





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనకల్ తాసిల్దార్ పున్నం చందర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం మహిళలకు అనేక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని ఎటువంటి సమస్య వచ్చిన మహిళలు ఐక్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికలను అంగన్వాడీ కార్యకర్తలను మరియు ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ నాయక్ ఈ ఓ ఆర్ డి శాస్త్రి బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్ ఎంపీటీసీ మరియు వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మహిళలు తెల్లాకుల రజిని మోర్ల పద్మ గ్రామ దీపిక జానుపాటి రేణుక అంతోటి జయకుమారి రచ్చ తిరుపతమ్మ మరీదు రేణుక యార్లగడ్డ రమాదేవి చేబ్రోలు నాగమణి ఆశా కార్యకర్తలు మరీదు లీల గంగుల విజయ గద్దె తులసి దొంతు దుర్గా అంగన్వాడీ కార్యకర్త ప్రసూనాంబ స్నేహంజలి మండల సమైక్య అధ్యక్షురాలు మంద రేఖ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలం బొగ్గులదొన గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంగం సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు.నూతన అధ్యక్షులు గా భూతం శ్రీశైలం,ఉపాధ్యక్షులుగా తంగిరాల ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా,బత్తుల రాజు,కోశాధికారిగా గోరటి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఏకుల హరీష్, భూతం కుమార్,చంద్రశేఖర్, జవాద్,గడ్డం చింటు, వెంకటేష్, మానూష్,నాగేష్,గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఆ మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేసిన స్టేట్ కోఆర్డినేటర్ రవికాంత్



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

ఆ మహాశివుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని స్టేట్ కోఆర్డినేటర్ రవి అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం షాద్ నగర్ నియోజక వర్గంలోని రామేశ్వరంలో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వారిని ఆశీర్వదించి ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ పరమశివుడి ఆశీస్సులు పొంది శుభాలు కలగాలని వారన్నారు. స్వయంభు లింగాన్ని దర్శించడం ఎంతో సంతోషం కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఇన్చార్జి మల్లికార్జున్ , రాజు , శ్రీను , శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో రామాజీపేట కు చెందిన అల్ఫోర్స్ విద్యార్థి కి ఛాంపియన్ షిప్



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ఇటీవల వేములవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట కు చెందిన కోల అశ్వద్ధామ కుమితే ( ఫైట్)లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించడంతోపాటు ఓవర్ ఆల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించాడని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు ఈ పథకం సాధించిన కోల అశ్వద్ధామను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అభినందించారు.

# సంఘం బలోపితానికి నా వంతుగా కృషి చేస్తాను

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగపాగ జంగయ్య మాదిగ నియామకం.
నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి




టీఎమ్మార్పీఎస్ సంఘం బలోపేతానికి,సమస్యల పరిష్కారం కోసం నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సింగపాగ జంగయ్య మాదిగ.గురువారం టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో సికింద్రబాద్ ప్యారడైజ్ హెూటల్ యందు టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఇందులో భాగంగా 10 ముఖ్యమైన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడానికి టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకోవడంతో జరిగిందని మీడియాకు తెలిపారు...ఈ సందర్భంగా సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ,,నాపై నమ్మకంతో నాకు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగకు,టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ళ బాల్ రాజ్ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నాఎదుగుదలకు కృషిచేసి సహకరించిన షాద్ నగర్ మున్సిపాలిటీ మరియు షాద్ నగర్ నియోజకవర్గం ప్రతి ఒక్క పత్రిక పెద్దలందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు..నాపై ఎంతో నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు టీఎమ్మార్పీఎస్ సంఘం బలోపితానికి నా వంతుగా కృషి చేస్తానని తెలియజేస్తూ మాదిగ మాదిగ ఉపకులాల దళిత బడుగు బలహీన వర్గాల సమస్యల కోసం నిరంతరం కష్టపడతానని తెలియజేశారు.

## చర్ల ఆదివాసి మహిళ శక్తి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకల్లో మహిళ ఉపాధ్యాయులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నేటి సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తారని,మహిళలు సమాజం లో శక్తి గా ఎదగాలంటే విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందని,మహిళాల చదువు సమాజ శ్రేయస్సు కు మార్గందర్శం అని ఈ సందర్భంగా అన్నారు, తల్లిదండ్రులు పిల్లలపెంపకంలో ఆడ,మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని,. ఓర్పు,సహనం మహిళలకు గొప్ప వరం లాంటివని వారు అన్నారు,అనంతర మహిళలు ఆట ఆటలతో సందడి చేశారు ,ఈ సందర్భం గా ఉద్యోగులకు, గృహిణులకు ఘనంగా సన్మానం చేశారు. చర్ల ఆదివాసి స్త్రీ శక్తి సంఘం తరుపున మహిళలందరీకి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో లడ్డు , పులిహోర తయారీలను సమీక్షించి పరిశీలించిన కార్య నిర్వహణ అధికారి శివకుమార్




### స్పెషల్ ఇన్చార్జి ఆఫీసర్ టి.నరేందర్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ నియోజకవర్గం రాయికల్ (రామేశ్వరం) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జాతర మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈవో శివకుమార్ , స్పెషల్ ఇంచార్జ్ ఆఫీసర్ టి.నరేందర్ లడ్డు పులిహెూర ప్రసాదాలను సమక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకే మంచి నాణ్యత కూడిన ప్రసాదాలను అందించాలని సూచించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నరేందర్ మాట్లాడుతూ....

మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. భక్తులకు నాణ్యతతో కూడిన లడ్డు , పులిహెూర ప్రసాదలను విక్రయించాలని నిర్వాహకులతో సూచించడం జరిగిందన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ వెంకట్ రెడ్డి , టి.మోహన్ రెడ్డి , రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో యువత ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో తమ సత్తాను చాటలని పిలుపునిచ్చారు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



షాద్ నగర్ పట్టణ కేంద్రంలో శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ లో ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వాతిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు దైర్యంగ ఉండాలి,జీవితంలో అనుకున్నది సాధించేందుకు తమ కకలని సాకారం చేసుకోవాలని సూచించారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంశలు తెలియచేశారు.'యత్ర నార్యంతు పుజ్యంతే రమంతే తత్ర దేవత ' వనిత భూమిపై నడయాడే దేవత,మహిళ మహిలో మహిమాన్విత. స్త్రీ లేకపోతే జననం లేదు,గమనం లేదు,జీవం లేదు,ఆఖరికి ఈ సృష్టీ ఏ లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళ ఉపద్యాయులకి ఆట, పాటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం , ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఏడుపాయల జాతర





-అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ . కలెక్టర్ రాహుల్ దంపతులు
- పూర్ణ కుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు
- జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందలు కల్గకుండా చూడాలి
- ఎన్నడూ లేని విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలు
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

పాపన్నపేట్ ప్రజా గొంతుక న్యూస్:

మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకోని ఏడుపాయల వనదుర్గభవాని మాత ఆలయ జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ %--% శివాణి రెడ్డిలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆది యోగి ఉత్సవ మూర్తి వద్ద జ్యోతి ప్రజ్వలనచేసి జాతర ప్రారంభించారు. ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఉచిత బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉదయం నుండే ఎదుపాయల కు భక్తుల రాక మొదలైంది. మంజీరా నదీ పాయల్లో భక్తులు పుణ్య స్నానమాచరిస్తున్నారు. పెద్ద ఎత్తున దుకాణాలు వెలిశాయి. ఆర్టీసీ వందలాదిగా ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేయగా కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డిలు శాలువాతో ఎమ్మెల్యే, కలెక్టర్ ను సత్కరించారు. అడిషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డిలు కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. మరో అదనపు కలెక్టర్

రమేష్, ఆర్డివో రమాదేవి అమ్మవారిని దర్శించుకుని జాతరఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నడూ లేని విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం కోటి రూపాయలతో మమ అనిపించిన ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు రెండు కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జాతరలో ఏర్పాట్లు చేశారు. జిల్లా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## అమ్మకు కష్టం వచ్చింది?
## అమ్మను ప్రభుత్వం ఆదుకోదా?



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం నందు ఏడుపదులు వయసులో ఎర్రని ఎండలో కాళ్ల సందున చెప్పును ఒడుపుగా పట్టుకుని ఆరే తో కుట్టు కుట్టు పొందికగా వేస్తూ జానెడు పొట్ట కోసం మహిళా దినోత్సవం రోజున ఆమె పడుతున్న కష్టం చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు,స్వయాన ఉపముఖ్యమంత్రి ఇంటికి కూత వేటు దూరంలో ఎస్బిఐ బ్యాంకు ప్రక్క సందులో రోడ్డుమీద ఈ సన్నివేశం మీడియా కంట పడింది,వివరాలు ఇలా ఉన్నాయి, మధిర కళామందిరం రోడ్ లోని ఎస్సీ కాలనీకి చెందిన ఏసుపోగు మారతమ్మ (70) సంవత్సరాలు వయసులో చెప్పులు కుడుతూ శ్రమైక జీవన సౌందర్యానికి ఆమె కలికితు రాయి అనవచ్చు,చెప్పులు కుట్టే వృత్తిలో నిత్యం కష్టపడుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నారు,ఎండలో ఆమెను పలకరించినప్పుడు తనకు ఉండటానికి కూడా ఇల్లు లేదని ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నానని,అందరూ వచ్చి ఫోటోలు తీసుకుని పోయే వారు మాత్రమే కానీ సాయం చేసే వారు ఎవరూ లేరని ,ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ తమ బ్రతుకులు మారడం లేదని ఆమె నిర్వేదంగా అన్నారు మహిళా చైతన్యం గురించి గొప్పలు చెప్పుకునే మహిళా దినోత్సవం రోజున ఆ అమ్మకు వచ్చిన కష్టాన్ని ప్రభుత్వాలు తీరుస్తాయో లేదో చూద్దాం.

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం దెందుకూరు గ్రామ వాస్తవ్యులు అల్లు అంకబాబు - రమాదేవి దంపతుల వివాహ మహెూత్సవము సందర్భంగా మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు ముందుగా కేక్ కట్ చేసి అనంతరము అన్న వితరణ చేసినారు. అల్లు అంకబాబు రమాదేవి మా,మానసిక దివ్యాంగ పిల్లల తరఫున మీకు పెళ్లి రోజు శుభాకాంక్షలు. మీరు ఇలానే నిండు నూరేళ్లు సంతోషాలతో కలిసి మెలిసి జీవించాలని, సిరి సంపదలతో అభివృద్ధి చెందాలని దేవుని ప్రార్థిస్తున్నాము. ఈ అన్న వితరణ కార్యక్రమంలో వారి కుమారుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

అల్లు అంకబాబు రమాదేవి మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ తెరిసా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# ఏడుపాయల ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే

## మైనంపల్లి హనుమంతరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది..

పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శించుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, వారికి ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పాలకమండలి సభ్యులుఅర్చకులు వేదమంత్రాలతో ఆ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారుఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి. సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం లో ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి మండలంలోని ఆయకట్టు నాన్ ఆయకట్టు ప్రాంతాలలో వర్షాలు లేక,బోర్లు బావుల కింద రైతులు సాగు చేస్తున్న వరి పొలాల ను సందర్శించి అనంతరం వారు మాట్లాడారు. వరి పొలాలు పొట్ట దశలో, కంకి దశలో ఉన్నాయని, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేయకపోవడం వల్ల వాగులు వంకలు బోర్లు బావులు పూర్తిగా అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు తెలిపారు. రైతులు ఇప్పటికే ఎకరాకు పాతిక వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయారని, కళ్ళముందే నీరు లేక పరిపొలాలు ఎండిపోతుంటే ఆవేదన చెందుతున్నారని, గత్యంతరం లేక పశువులను మేపుతున్నారని వారు తెలిపారు. బోర్లు పూర్తిగా అడుగంటిపోయాయని, మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, వాగులలో నీరు లేక మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి వాగులు చెరువులు నింపాలని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి మంచినీటి కొరత నుండి అరికట్టి ప్రజలను కాపాడాలని వారి సందర్భంగా కోరారు. బోర్లు ఎండిపోయి బత్తాయి, నిమ్మ ,పండ్ల తోట రైతులు తోటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు.



ప్రభుత్వం కరువు నివారణ చర్యలకు వ్యవసాయ ఉన్నతాధికారులతో పరువు పర్యటనలు, సర్వేలు నిర్వహించి ఎండిపోయిన పంట పొలాలను రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, మలికంటి చంద్రశేఖర్,, కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు, తోటపల్లి బాల నారాయణ, వింజమూరు పుల్లయ్య, వింజమూరు శివ తదితరులు పాల్గొన్నారు

## వేలలా గట్టు మల్లన్న ఆలయానికి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్



మంచిర్యాల జిల్లా జైపూర్ వేలాల గట్టు మల్లన్న ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ని పురస్కరించుకొని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు యువ నాయకులు గడ్డం వంశీ దర్శించుకుని.ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. జాతరకు వచ్చిన భక్తులకి. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారికి.నిలువెత్తు తులాభారం వేసి మొక్కులు సమకూర్చుకున్నారు ఆలయ అర్చకులు.తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించినారు అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.కోరిన కోరికలు తీర్చే దేవుడు గట్టు మల్లన్న...ఇక్కడి ఈ ప్రాంత ప్రజలు ఆరాధ్య దైవంగా కొలుస్తారు.ప్రతి సంవత్సరం ఈ జాతరకు మూడు నుంచి నాలుగు లక్షల మంది వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు అని ఈ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి విశాఖ ట్రస్ట్ సేవలు అందిస్తాం.ఇప్పటికే చాలా చోట్ల బోర్లు వేశాం భక్తుల సౌకర్యార్థం ఆలయానికి రోడ్లు రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి రోడ్లు మంచి నీటి సౌకర్యాలు కల్పించేలా వచ్చే జాతర వరకి ప్రజలకి భక్తులకి అందుబాటులోకి తెస్తాన నిభక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాలి నడకన నడుచుకుంటూ వచ్చాను వీలైనంత వరకు అందరూ.కాలి నడకన వస్తె భక్తులకు ఇలాంటిఇబ్బంది ఉండదు అని పేర్కొన్నారు.

# మహేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు - అందెల

ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 8// చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర మండలంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు . అనంతరం మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తల్లోజు ఆచారి, కదారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మహేశ్వరం మండల ఎంపీపీ కుండే వెంకటేష్,స్థానిక ఎంపీటీసీలు సుదర్శన్ యాదవ్, మహేశ్వరం మండలం బీజేవైఎం అధ్యక్షుడు శ్రవణ్, సర్పంచులు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు



చెరుకుపల్లి వెంకటరెడ్డి, తుక్కుగూడ కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, జాపాల సుధాకర్, తుక్కుగూడ బీజేవైఎం అధ్యక్షులు రాకేష్ గౌడ్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, నిఖిల్ సింగ్, బిజెపి,బీజేవైఎం మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి వికసిత్ భారత్ ప్రచారరథం



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్:

బిజెపి వికసిత్ భారత్ సంకల్ప ప్రచారయాత్రలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సం.ల పరిపాలనలో చేసిన అభివృద్ధిని, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు తెలియచేసే విధంగా బిజెపి ప్రచార రథం సుల్తానాబాద్ మున్సిపాలిటీలోకి వచ్చిన సందర్భముగా వీడియో స్క్రీన్ ద్వారా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గజభింకర్ పవన్, గుడ్ల వెంకటేష్, బిజెపి నాయకులు ఉషణ అన్వేష్, శేకర్ మాస్టర్, చిట్టవేని సదయ్య, బుర్ర సతీష్ గౌడ్, ఈశ్వర్, సంపత్, సతీష్, రాజేష్, కనుకయ్యా, మరియు బిజెపి అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి సోమనాథుని ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి






పాలకుర్తి మార్చ్ 8(ప్రజా గొంతుక )

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

పాలకుర్తి సోమనాథుడి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి,అనంతరం ఆలయ ప్రాంగణంలో కలియ తిరుగుతూ అధికారులకు భక్తులకు తగు సూచనలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ పాలకుర్తి సోమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకము కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అనంతరం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. జాతర బ్రహ్మాండంగా జరగాలి,భక్తుల దర్శనార్థం జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని ఈ ఒక్కరోజు అధికారులు అప్రమతంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాప్రతినిధులు,ముఖ్యనాయకులు,ఆలయ ధర్మకర్తలు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి (సాగర్) మండలం,ఎల్లపురం గ్రామ వాస్తవ్యులుఆవుల సాయిలు యాదవ్ కుమారుడు

మధు యాదవ్ - కల్పన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి

ఎమ్మెల్సీ తో పాటుమాజీ యం.పి.టి.సి అంజి యాదవ్,ఆర్.యం.పి వెంకటేశ్వర్లు,పంచాయతీ సెక్రటరీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,రాజవరం గ్రామ యువకులు క్రికెట్ కిట్ కావాలని బుసిరెడ్డి ఫౌండేషన్ వారిని సంప్రదించగానే తక్షణమే స్పందించి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి కి రాజవరం గ్రామ యువకులకు క్రికెట్ కిట్టు అందజేయమని చెప్పగా వెంటనే బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజవరం గ్రామ యువకులకు క్రికెట్ కిట్టు ని అందజేశారు ఆయన మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి, మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కోడుమూరి నారాయణ రెడ్డి, గడ్డం సజ్జన్ రాజవరం యువకులు మల్లిఖార్జున,నజీర్, ప్రవీణ్, అంజిబాబు, బ్రహ్మరాజు, పరిపూర్ణచారి,మక్తర్,అనిల్,చింటు,రాకీ,గణి మరియు తదితరులు పాల్గొన్నారు.


# మహాశివరాత్రి సందర్భంగా పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన.నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం జిల్లా చైర్మన్ వర్ర వెంకటరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలం పెద్దగట్టు గ్రామం దేవరశల హర హర మల్లయ్య స్వామి దేవాలయంలో ఈరోజు మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి - గంగ భవాని,దంపతులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక మధుసూదన్ రెడ్డి - తనుహ్య దంపతులు పాల్గొన్నారు..

# భగుడు శివయ్యను దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లాతిరుమలగిరి సాగర్ మండలం,రంగుండ్ల తండాలో,వెలసినశ్రీ మహాశివరాత్రిపర్వదినం పురస్కరించుకొనిభగుడు శివయ్యను దర్శించుకున్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి,కోటిరెడ్డి నూతనంగా వెలసిన భగుడు శివయ్యను,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులతో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలోతిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ భగవాన్ నాయక్, జడ్పిటిసి సూర్యభాష నాయక్, మాజీ సర్పంచ్ కోటియనాయక్, మాజీ ఉపసర్పంచ్ బాబురావు నాయక్, శ్రీనివాస్ నాయక్, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేత అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 8

పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్పబస్తి వాసి యూత్ కాంగ్రెస్ బస్వరాజ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పార్వదినాన్ని పురస్కరించుకొని వేసవికాలం సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి .ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రతిఒక్కరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.బొల్లారం మున్సిపాలిటీకి వేలాదిమంది ప్రతీరోజు రాకపోకలు జరుపుతుంటారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ వేసవికాలం ప్రజల దాహర్తీ తీరుస్తున్న బస్వరాజ్ కి నా అభినందనలు.ప్రజలందరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఖాజీపల్లి కిరణ్, నాగరాజు,అమరాజ్ దూబే,విక్రమ్,సంపత్, సాయి,మహాదేవ్,శివ,సునీల్, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం..



ప్రజా గొంతుక న్యూస్/హాలియా/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెజవాడ సత్యనారాయణ (ఎక్స్ ఆర్మీ) సహకారంతో నల్లగొండ జిల్లా పానగల్ గ్రామం ఛాయా సోమేశ్వరం ఆలయంలో వచ్చిన ప్రతి ఒక్క భక్తునికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంసాని వెంకటరెడ్డి, మారపాకుల మల్లికార్జున్ గౌడ్, అయితే గోని సతీష్ గౌడ్, అనుముల ప్రశాంత్, అలుగుల అశోక్ రెడ్డి, నామ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కండ్లకోయ సభకు భారీగా తరలి రండి పార్టీ శ్రేణులకు పిలుపు..



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్

మేడ్చల్ కండ్లకోయలో నూతనంగా నిర్మించబోతున్న ఐటీ పార్క్ శంకుస్థాపన మరియు భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. విచేయుచున్నందున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి విచేయుచున్న భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు 4 గ్యారంటీలు అమలు అయ్యాయని త్వరలోనే గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా కోటిలింగేశ్వర...మమ్మేలుకోవయ్యా





కొత్తకోట (ప్రజా గొంతుక)వికె

కోరిన వారికి కొంగుబంగారై నిలిచిన కోటిలింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పురస్కరించుకొని కోటి కాంతులతో విరాజిల్లుతూ ముస్తాబయింది. ఈ ఆలయ ప్రాంగణం అంత విద్యుత్ దీపాల వెలుగులో విరాజిల్లుతుంది ఆలయం లోపల వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు,అభిషేకాలు,అర్చనలు భక్తులు ఉపవాసాలతో లింగార్చన,బిల్వార్చన రుద్రాభిషేకాలు చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి రెండు గంటల సమయం పట్టింది. హర హర మహాదేవ శంభో శంకర,ఓం నమశ్శివాయ అంటూ శివ పంచాక్షరి తో భక్తులు పరవశించిపోయారు. వేలాది మంది భక్తులు జాగరణ చేసేందుకు దేవాలయానికి వచ్చి శివనామ కీర్తనలు ఆలపించారు. ఆలయ కమిటీ భక్తులకు స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేశారు. తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

భక్తుల కోరికలు తీర్చుతూ కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం రామేశ్వరంలో ఉన్న శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామిని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముడే స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించినట్లు పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఏటా మహా శివలింగం క్రమంగా పెరుగుతూ వస్తుండటంతో భక్తులు ఎంతో ఉత్సాహంతో శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నందుకు షాద్ నగర్ డివిజన్ ప్రజలతో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని వివరించారు. దేవదాసు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శించుకోవడం కాకుండా రాత్రి జాగారం చేసి శనివారం ఉపవాస దీక్షలను విరమించుకొని వారి వారి గ్రామాలకు తిరుగు ప్రయాణం అవుతారు. కాశీ పుణ్యక్షేత్రం తరహాలో శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి నీ భక్తులు




కొలుస్తుంటారని పేర్కొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి




**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 8**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రామచంద్రాపురం సాయి నగర్ కాలనీ యందు పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీ అంజిరెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా వారికి జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ కార్యక్రమంలో పెంటారెడ్డి, జైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాజు పాల్గొన్నారు

# గ్రేస్ గార్డెన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 5వ వార్షిక వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

గ్రేస్ గార్డెన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ షాద్నగర్ తన 5వ వార్షిక దినోత్సవాన్ని గ్రాంట్ పద్ధతిలో 7 మార్చి 2024న జరుపుకుంది.

పాఠశాల డైరెక్టర్ శ్రీ బాబు జాన్ అధ్యక్షతన జరిగిన శుభ సభలో షాద్ నగర్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేడుకలను ప్రారంభించారు.ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేస్తూ షాద్నగర్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి గ్రేస్గార్డెన్ స్కూల్ ఎనలేని కృషి చేస్తోందని, సామాన్యులకు కూడా అందుబాటు ధరలో ఉండేలా సహేతుకమైన తీరాన్ని అందించాలన్నారు.

గ్రేస్ గార్డెన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రత్యేక దృష్టితో పని చేస్తోందని, మేధో, శారీరక, భావోద్వేగ, సామాజిక అంశాలతో కూడిన అద్వితీయమైన మరియు అద్భుతమైన సామర్థ్యాలను గ్రహించడం ద్వారా బలమైన పునాదితో కొత్త తరాన్ని సృష్టించేందుకు కృషి చేస్తోందని పాఠశాల డైరెక్టర్ శ్రీ బాబు జాన్ వివరించారు. మరియు ఆధ్యాత్మిక అంశం. కొత్త తరం వారి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా చేయడమే విద్య యొక్క అంతిమ ఉద్దేశమని ఆయన పునరుద్ఘాటించారు.ప్రిన్సిపాల్ ఐషాబాబు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన నివేదికను సమర్పించారు. గ్రేస్ గార్డెన్ యొక్క అన్ని కార్యకలాపాలు, అకడమిక్ ఎక్సలెన్స్, కరాటే, యోగా, సంగీతం, నృత్యం, అబాకస్ మొదలైనవన్నీ శాస్త్రీయంగా చదవడం, రాయడం మరియు గణిత నైపుణ్యాలను నిర్ధారించడానికి మాత్రమే కాకుండా మొత్తంగా రూపొందించబడిందని ఆమె వివరణాత్మక నిష్ణాత విద్యా కార్యకలాపాల ప్రదర్శన ద్వారా పేర్కొంది. పిల్లల అభివృద్ధి.రెవ. సెయింట్ జోసెఫ్ చర్చి వికార్ స్టెబిన్ పొంథెక్కన్ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ చింటూ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, బి. జోసెఫ్, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్, మాస్టర్: ఎస్.మోహన్, స్కూల్



హెడ్ బాయ్, కుమారి.బి . శరణ్య, పాఠశాల ప్రధాన బాలిక,

శ్రీ హరికుమార్, అధ్యక్షుడు, ఉనర్వు కేరళ ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ,సెయింట్ మేరీస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ జోసెఫ్ బెర్క్మన్స్ మరియు టీచర్స్ ప్రతినిధి శ్రీమతి శ్రావణి ఈ సందర్భంగా సన్మానాలు చేశారు.

"ఇది నిజంగా కొత్త తరం యొక్క బహుముఖ కళలు మరియు సాంస్కృతిక ప్రతిభకు అద్భుతమైన సంధ్య. ఇది విద్య యొక్క అందమైన ముఖం కూడా..కొత్త తరాన్ని తయారు చేయడం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల సామరస్యపూర్వక సమన్వయం చేయాలని తెలిపారు.

# దాహార్తి తిరుస్తున్న యువత..



**భక్తులకు చలి వేంద్రం ఏర్పాటు చేసిన జిల్లా సాధన సమితి అధ్యక్షులు.**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**



ఫరూఖ్ నగర్ మండలం రామేశ్వరం జాతరలో భక్తుల కోసం దాహార్తి తీర్చడానికి యువకుడు ముందుకోచ్చాడు.. బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని రామేశ్వరంలో జిల్లా సాధన సమితి షాద్ నగర్ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.షాద్ నగర్ పట్టణ సీఐ ప్రతాప్ లింగం తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... భక్తుల కోసం గత పది సంవత్సరాలుగా సేవా కార్యక్రమం చేపట్టడం చాలా అభినందనీయమని కొనియాడారు. ముందు మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సిఐ సూచించారు.ఈ కార్యక్రమంలో దర్గా వెంకటేష్, నాయకులు ఆవ జగన్, మహిపాల్ రెడ్డి, సూర్య కార్తీక్ శ్రీ చరణ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి రోజు శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు



**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

గురువారం ఉదయం శివరాత్రి రోజు గురుస్వామి కమ్మరి భూపాల చారి ఆధ్వర్యంలో రారా శంకర శంభో శంకర అంటూ భక్తి పరవశంతో భజనలు చేసుకుంటూ పెద్ద ఎల్కిచర్ల నుండి శివ స్వాములు శివస్వాములతో కలిసి టూరిస్ట్ బస్సులో శ్రీశైలం, కాశీ,అయోధ్యా తదితర పుణ్యక్షేత్ర దర్శనాలకు సమీప గ్రామాలు ఎల్కాగూడెం లక్ష్మీదేవిపల్లి, వీరన్నపేట గాలిగూడెం, మేడిపల్లి చౌదరిగూడెం తదితర గ్రామాల స్వాములతో కలిసి బయలుదేరి వెళ్ళారు.ఈసందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ... ప్రతిఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి, కేవలం దీక్షలో మాత్రమే కాకుండా నిజ జీవితంలో ప్రతిరోజూ ధ్యానం, పూజా,పరోపకారం, సేవా తత్వం సద్గుణాన్ని అలవర్చుకోవాలి. దైవభక్తిని అలవర్చుకొని ఆచరిస్తే మోక్షం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ యొక్క యాత్రలో నర్సింహులు, బాలరాజు, బుగ్గయ్య, హరీశ్వరరెడ్డి, వెంకట్,రాంరెడ్డి,యాదయ్య,,కేశవులు,అనిల్, వీరేశ్,తదితరులు పాల్గొన్నారు.



# శంభు లింగేశ్వర కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్న జెడ్పిటిసి



**ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ**

మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామంలో కొలువై ఉన్న పార్వతి శంబు లింగేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటి సభ్యుడు,జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఊరిపాక్క సరిత నగేష్ ,ఏరుకొండ లింగ

**స్వామి, పాండుగౌడ్,**
**ఆళ్వాల్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.**



**సరిమల్ల ప్రవీణ్ ను సన్మానించిన డా.కోట రాంబాబు**
**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**

2023 వ సంవత్సరంలో జరిగిన గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు ఇటీవలే విడుదల అయిన ఫలితాలలో మధిర లోని లడక్ బజార్ కు చెందిన సరిమల్ల ప్రవీణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకులాల్లో సోషల్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబంలో వారి తల్లిదండ్రులు మరియు సోదరుడు ఉపాధ్యాయులు కావడం అభినందనీయం అని వారి కుటుంబం అందరికీ ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట జయరాజు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్గండీడ్ మార్చ్ 8**



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం గండీడ్ మండల పరిధిలోని పగిడ్యాల్ గ్రామంలో ఎన్.ఆర్ ఈ జి ఎస్ 5 లక్షల నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్యపు రెడ్డి, అంజిలయ్య,మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి,మహేందర్ జి,నారాయణ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**ప్రజా గొంతుక గద్వాల టౌన్:**



హరిహరాదుల క్షేత్రం, ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శివాలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద రావు మాట్లాడుతూ హరిహరాదుల క్షేత్రమైన ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అతి ప్రాచీనమైనదని ఇక్కడ దర్శించుకుంటే కాశి, శ్రీశైలం, చిదంబరం వంటి పుణ్యక్షేత్రాలను దర్శించిన ఫలితం దక్కుతుందని ఆయన తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న మల్దకల్ శ్రీ తిమ్మప్ప క్షేత్రానికి భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని వారు కోరారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఆచారి,రవి, నాగరాజు శర్మ, చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ




ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

హాలియా లో వి ఎస్ ఆర్ స్కూల్ 20 వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కొట్టే ఏడుకొండలు ( ది మిషన్ వ్యవస్థాపకులు) పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం.. రాజరమేష్, కొట్టే సైదులు. జోసెఫ్..కరస్పాండెంట్ వెంకట్ సార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ నర్సింగ్ రావు దంపతులు.



ప్రజా గోంతుక న్యూస్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి

బండ రామేశ్వరం పల్లి గ్రామంలోని శివాలయంలోని శివలింగానికి 75 వేల రూపాయల నగదుతో వెండి కిరీటానికి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు సొంత డబ్బులు అందజేస్తానని తెలిపారు.అలాగే గ్రామంలో నిర్మించే కళ్యాణ మండపానికి, పనులు ప్రారంభించినప్పుడు తన సొంత ఖర్చులతో, ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇస్తానన్నారు.

## బి.ఎస్.పి పట్టణ అధ్యక్షులుగా కోయగూరి వెంకటేశ్ యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 8 ప్రజా గొంతుక ప్రతినిధి.

భువనగిరి పట్టణ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా కోయగూరి వెంకటేష్ యాదవును బహుజన సమాజ్ పార్టీ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది

పట్టణ ఉపాధ్యక్షులుగా బర్రె రామకృష్ణ. ప్రధాన కార్యదర్శిగా బొజ్జ లింగం. కార్యదర్శిగా నిమ్మల రవికుమార్ కోశాధికారిగా కానుకుంట్ల రాము. బి వి ఎఫ్. కొల్లూరి రామ్ చరణ్ ను నియమించడం జరిగినది . బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని పురపాలక ఎన్నికల్లో గెలిచి మున్సిపల్ చైర్మన్ అయ్యేవిధంగా పనిచేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో. బాసాని మహేందర్. మహేష్. బర్రె నగేష్ తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా



ప్రజా గొంతుక మార్చి 8 దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా వెల్లంకి గ్రామంలో ని శ్రీ శంభూ లింగేశ్వర స్వామి వారిని ఇడెం శ్రీనివాస్ దంపతులు లకుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. తర్వాత నిత్య దీపారాధన గురించి 12 కాటన్ల నూనె కి ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ తరుపున సంస్థ అధ్యక్షులు శ్రీ ఇడెం శ్రీనివాస్ , మరియు ఉపాధ్యక్షులు శ్రీమతి ఇడెం రాధ శివాలయ కమిటీ అధ్యక్షులు శ్రీ వనం సత్తయ్య ఆద్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ విద్యాసాగర శర్మ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు శ్రీ రావీటి సతీష్ మరియు శ్రీ గంజి రంగయ్య మరియు శ్రీ పోచబోయిన జంగయ్య పాల్గొనడం జరిగింది.

## పాపన్నపేట మండలంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

పాపన్నపేట,ప్రజా గొంతుక న్యూస్

పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో తెల్లవారగానే మహాశివరాత్రి సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా వివిధ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపన్నపేటకు చెందిన భట్టు నాగరాజు మనవడిని పరమశివుడి రూపంలో అలంకరించగా పలువురిని ఆకట్టుకున్నాడు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని ట్రూ గాస్పల్ హీలింగ్ మినిస్ట్రీస్ సొసైటీ తరపున వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి రత్నమాల స్త్రీల యొక్క ప్రాముఖ్యతని చాటుకున్నారు తల్లిగా చెల్లిగా వదినగా రకరకాల మానవ మొనగాడ జీవితాలకు ఆధారం స్త్రీ భార్యగా ఎన్నో ఒత్తిళ్ళను ఎన్నో బాధలను అవమానాలు భరిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ సమాజంలో గౌరవంగా ఉండాలని పట్టుదలతో పిల్లలను పోషిస్తూ తను తిన్న తినకున్న పిల్లలు బాగుండాలని పై స్థాయికి రావాలని ఎన్ని బాధల నైనా భరిస్తూ భర్త తాగుబోతు తిరుగుబోతు అయినప్పటికీ పిల్లల కోసమే జీవిస్తూ ఉండే స్త్రీ గౌరవాన్ని ఎంత చెప్పినా తక్కువే స్త్రీ ఎక్కడైతే గౌరవంగా ఉంటుందో ఆ కుటుంబం కలకలాడుతుందని స్త్రీ ఎక్కడైతే అవమానించబడుతుందో అణిచివేయబడుతుందో స్త్రీని తక్కువ చేసి ఇబ్బందులకు గురవుతుందో ఆ కుటుంబం ఏనాడు పైకి రాదని వారు స్త్రీ గురించి చక్కగా వివరించారు అదేవిధంగా మానవ మనుగడకు చెట్లే మూలాధారమని గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు , నల్లగొండ సమ్మయ్య, ఆధ్వర్యంలో టీజీ హెచ్ఎంఎస్ సంస్థ ప్రెసిడెంట్ ,ఎం కృపాకర్ నాయక్ , సమక్షంలో ఎంఈఓ రత్నమాల , చేతుల మీదుగా వాటర్ ఆపిల్ పండ్ల మొక్క నటించారు మన ప్రేమికుడు సమ్మెను అభినందించారు టీజీ హెచ్ ఎంఎస్ సంస్థ జనరల్ సెక్రెటర్ ఎం శంకర్, సంస్థ ట్రెజర్ రాధాబాయి, అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు ఈ



కార్యక్రమంలో టీజీహెచ్ఎం సొసైటీ వైస్ ప్రెసిడెంట్ దొడ్డ కరుణాకర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాసికంటి ఈశ్వర్, దేశ బోయిన ఆశయ ,ఆంగోత్ లక్ష్మణ్ నాయక్, జాటోత్ దివ్య, పాస్టర్ రూతమ్మ, తదితరు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవాలయాలు

**శివనామ స్మరణతో పలు ఆలయాలు పరవశించిపోయాయి**

**చిన్న చింతకుంట/కొత్తకోట/అడ్డాకుల/మూసాపేట్/భూత్పూర్/దేవరకద్ర/కౌకుంట్ల (ప్రజా గొంతుక) వీకే**

నియోజకవర్గంలోని పలు శైవాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పురస్కరించుకొని పలు ఆలయాలు కోటి కాంతులతో విరాజిల్లుతూ ముస్తాబయ్యాయి. ఆలయాల ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో విరాజిల్లయి. ఆలయాల్లో వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

చిన్న చింతకుంట మండలంలోని వడ్డేమాన్ రామలింగేశ్వర స్వామి ఆలయం, కొత్తకోట మండల పరిధిలోని కోటిలింగేశ్వర స్వామి ఆలయం, పామ మాపురం శివాలయం, అడ్డాకుల మండల పరిధిలోని కందూరు రామలింగేశ్వర ఆలయ%శీ% మరియు మండలాల్లో ని వివిధ క్షేత్రాల్లో భక్తులు ఉపవాసాలతో బిల్వార్చన,లింగార్చన,రుద్రాభిషేకాలు చేశారు.హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అంటూ శివ పంచాక్షరి ని స్తుతిస్తూ భక్తులు పరవశించిపోయారు. వివిధ ఆలయాల్లో శివనామ స్మరణతో ఎటు చూసినా ఓంకారనాధుని ధ్వనులే వినిపించాయి. వేలాది మంది భక్తులు జాగరణ చేసేందుకు దేవాలయాలకు వచ్చారు. గ్రామాల్లో పలు ఆలయాల్లో అనేక సాంస్కృతిక మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ భ్రమరాంబనాధుని వైభవాన్ని భక్తులు కనులతో వీక్షించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.



వివిధ ఆలయాల్లో ఆలయ కమిటీలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక సదుపాయాలు కల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

# మోతెగడ్డ వీరభద్ర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

గోదావరి నది ప్రవాహం మధ్యలో ఓ గుట్టపై వేంచేసిన వీరభద్రస్వామి ఆలయం ఎంతో ప్రాచీన పురాతన ఆలయంగా ప్రసిద్ధి.తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి విధంగా గోదావరినది మధ్యలో ఉన్న ఏకైక ఆలయంగా ప్రసిద్ధి కెక్కింది. బూర్గంపాడు మండలం మోతె గ్రామానికి కొద్ది దూరానికి గోదావరి నది మధ్యలో ఈ ఆలయం ఉంది.గోదావరి సమీపం నుంచి సుమారు కి.మీ దూరంలో గుట్టపై ఈ ఆలయానికి చేరుకోవాలంటే నాటు పడవల చేరుకోవాల్సిందే.మోతెగడ్డ వీరభద్రుడు గిరిజనులకు అతి ప్రీతుడుగా కొలవడంతో ప్రతి శివరాత్రి పర్వదినాన జరిగే కళ్యాణ మహెరీత్సవాన్ని వీక్షించేందుకు అధికంగా భక్తులువస్తుంటారు.ఈ కల్యాణానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు చత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి అధికంగా గిరిజనులు కల్యాణానికి తరలి రావడం ద్వారా గోదావరి నీటిప్రవాహంప్రమాదస్థాయికి మించి ప్రవహించినా ఆలయం పురాతన కాలం నుంచి ఇప్పటికీ ముంపుకుగురి కాలేదని పూర్వీకులు చెబుతుంటారు.ఇక్కడ కొలువున్న వీరభద్రస్వామి కళ్యాణంతో పాటు గిరిజనులు సంప్రదాయ పద్ధతుల్లో నేటికీ పూజలు కొనసాగుతున్నాయి. మోతెగడ్డవీరభద్రస్వామిగాభక్తులుకొలుస్తుంటారు.స్వామిని దర్శించేందుకు భక్తులు నాటు పడవలతో గోదావరి నదిని దాటి నదిమధ్యలో ఉన్న ఆలయాన్ని దర్శించుకుంటారు.కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించగా ఈ ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు అనువైన పరిస్థితులను కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న ఆలయ అభివృద్ధి



మాత్రం అలానే ఉండిపో యిందని భక్తులు పేర్కొంటున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం అయినా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది

ప్రజా గొంతులో న్యూస్/మంథని/మార్చ్ 8

పెద్దపల్లి జిల్లా మంథని లో మహాశివరాత్రి పర్వకాలం పురస్కరించుకొని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్ధిల్లాలి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. పట్టణంలోని శ్రీ బిక్షేశ్వర, ఓంకారేశ్వర, శ్రీ శక్తి హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.

**రాష్ట్ర ప్రజలకు మాహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.**

జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈసందర్భంగా మంత్రివర్యులు శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు పడకపోవడం వల్ల ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య రాకూడదని ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

బ్యారేజీల విషయంలో మేము సాంకేతిక నిపుణలము కాదని, సాంకేతిక నిపుణులు మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పరిశీలించిన అనంతరం చేసే సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని చెప్పారు. రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం గోదావరి నది లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల కోసం ప్రత్యేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అల్పాహార శిబిరం ను ప్రారంభించి, భక్తులకు వడ్డించారు.

అనంతరం మంథని డిపోను సందర్శించి కార్మికులతో మాట్లాడి సమస్యలను



తెలుసుకున్నారు. శివరాత్రి సందర్భంగా వేలాల జాతరకు మంథని డిపో నుండి భక్తుల కోసం ఆర్టీసీ బస్సును ప్రారంభించారు.మంథని మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు

# శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ అజయ్

రాజేంద్ర నగర్ :మార్చి 8 ప్రజా గొంతుక

మహా శివరాత్రి సందర్భంగా శంకర్ మార్ట్ ఆలయంలో ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి పురస్కరించుకొని శంషాబాద్ మునిసిపల్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శంకర్ మార్ట్ ఆలయంలో స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్ కౌన్సిలర్ అజయ్ .ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ..మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆ పరమశివుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.అదే విధంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భిక్షేశ్వరాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 8
మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహావాది విజయకుమార్, మహావాది శివ, శ్రీరంభట్ల శ్రీనివాస్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రవేశించిన శ్రీధర్ బాబు మొదట విగ్నేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం లింగ రూపంగా ఉన్న దక్షిణామూర్తిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ విక్షేశ్వర స్వామికి వేద పండితులు కాచే లింగన్న, ఆలయ పూజారి పల్లి సంజీవ్ లు స్వామివారికి శ్రీధర్ బాబుతో అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఐలి ప్రసాద్, శ్రీరంభట్ల శ్రీనివాస్, పెంటరి రాజు, పెండ్రి సురేష్ రెడ్డి, పెరవేణి లింగయ్య యాదవ్, శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతరావు, లైసెట్టి రాజు, మహిళా నాయకురాళ్ళు పెండ్రి రమాదేవి, శ్రీరంభట్ల సంతోషి, మారుపాక నిహారిక, ఆయేషా బేగం



తదితరులు ఉన్నారు.

# పురుషుడితో సమానంగా అన్నిరంగాల్లో మహిళలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:
సమాజంలో సగభాగమైన స్త్రీమూర్తి పురుషుడితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని జనగామ జిల్లా జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ అన్నారు.శుక్రవారం అభినందన సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని పెంబర్తిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రధానం చేసిన స్త్రీ శక్తి పురస్కారాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమానికి అభినందన సోషల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జి.కృష్ణ మాట్లాడుతూ సమాజ ఎదుగుదలకు,అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో స్త్రీలు ప్రముఖ పాత్ర ఉందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లోకి మహిళలకు స్త్రీ శక్తి పురస్కారాలు అందజేశారు.పురస్కారం అందుకున్న వారిలో కొట్టే శ్రీలత, బుదారపు లావణ్య,రేఖ,బహజన నిరోషా,వి.వసంత,స్రవంతి,రాగి ఈశ్వరమ్మ,వంగ పద్మ, ప్రవళిక ఉన్నారు.ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పై కవితల పోటీలు నిర్వహించారు.విజేతలైన విద్యార్ధినీలు 5 గురుకి ప్రోత్సాహకరమైన బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జానపద కవి కడకంచి పాపయ్య,సంగీత దర్శకుడు



చిలుమోజు సాయికిరణ్,అంబాల శివనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ పర్యాటక ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం రాచకొండ గ్రామంలో గొప్ప పురాతన నగరం ఉన్నదని దానినే రాచకొండగా పిలుస్తారని రాచకొండ రాచప్ప కమిటీ చైర్మన్ కృష్ణ యాదవ్ అన్నారు. రాచకొండ సుందరమైన, అద్భుతమైన ప్రాంతమని రాచకొండలో వున్న శివాలయం మరియు వివిధ ఆలయాలను అభివృద్ధి చేసే క్రమంలో ఈ వేదిక ద్వారా చేస్తున్నాము.రాచకొండ క్రీస్తు శకం 13,15.శతాబ్దాల మధ్యన రేచర్ల పద్మనాయక కాలంలో ఒక వెలుగు వెలిగిన రాచకొండ ప్రాంతం, 1480 లో కనుమ రుగైంది. సుమారు 6 నుండి 7 వందల సంవత్సరాల క్రితం వెలుగు వెలిగినటువంటి నగరం శిథిల నగరంగా చీకటిలో ఉన్నటువంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ప్రయత్నంలో 2004 నుండి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామనీ అన్నారు ఇక్కడ స్వయంభూ గా వెలిసినటువంటి శివలింగం2012 లోబయట పడినతువంటి శివలింగం యొక్క విశిష్టతని శివలింగం యొక్క చరిత్రను బైటి ప్రపంచానికి పరిచయం చేసే క్రమంలో రాచకొండలోప్రాంతంలో ఉన్న శ్రీ ఆదిమహా విష్ణువు దేవాలయం, లక్ష్మీనర సింహాస్వామిఆలయం.రాచకొండలోరామాలయం,పద్మనాభస్వామి ఆలయం నారాయణపురం పాత శివాలయం రాచకొండ రామాలయం అదేవిధంగా గోపాలస్వామి ఆలయం పద్మ నాయకులు కట్టిన గుళ్ళు దాదాపు 15 గుళ్ళు సజీవంగా ఈ రాచకొండకు 15 కిలోమీటర్ల దూరంలో అనేక దేవాలయాలున్నాయి. ఈ ఆలయాలు ఉన్నట్లుగా బైటి ప్రపంచానికి తెలియాలనే ఉద్దేశంతో ఈ రాచకొండ పర్యాటక ఉత్సవాలు గత 8 సంవత్సరాలుగా చేస్తూ వచ్చాము. 2012 లో వెలువడినటువంటి శివలింగం బైటి ప్రపంచానికి పరిచయం చేసిన





ఘనత చరిత్ర ఉన్నదని అన్నారు.ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను మూడురోజులు ఈ ఉత్సవాలను నిర్వహిస్తామనీ తెలిపారు.ఇక్కడికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం,అన్నదాన కార్యక్రమం, రాత్రివేళ కరెంటు సౌకర్యం రాచకొండలో కల్పిస్తామని అన్నారు. రాష్ట్ర బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కూడా పర్యటక ఉత్సవాలు బాగంగా భరత నాట్యం, ఒగ్గు కళాకారుల చే,డప్పు వాయిద్యాల కార్యక్రమం ప్రతి సంవత్సరం వివిధ సంగీత కార్యక్రమాలు పోటో ప్రదర్శనా,మొదలగు కార్యక్రమాలునిర్వహిస్తున్నాము .రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించే క్రమంలో పర్యాటక ఉత్సవాలు ప్రారంభించాము. ఈ కార్యక్రమంలో రాచకొండ రాచప్ప కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దివ్యంగుల వాహనాల మంజూరులో.. లోపాలు

## ప్రభుత్వ కార్యాలయుల చుట్టూ.. అర్హులైన దివ్యంగులా ప్రదక్షణలు
## అర్హులైన దివ్యంగులను, గుర్తించాలి.
## దివ్యంగుల జాతీయ వేదిక సిద్దిపేట కమిటీ డిమాండ్

**సిద్దిపేట మార్చి.08 (ప్రజా గొంతుక):-** ప్రభుత్వం ద్వారా, దివ్యంగులకు పంపిణీ చేసే సహాయ ఉపకారణాల విషయంలో.. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం. దివ్యంగుల కోటలోనీ "(త్రి-చక్ర) స్కూటీ" వాహనాలను, అర్హత లేని వారికే.. అధికారులు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ.. మంజూరు చేసి, చేతులు దులేపసుకుంటున్నా వైనం సిద్దిపేట జిల్లాల్లో చోటుచేసుకుంటుంది. గత సంవత్సరం మార్చి, ఎప్రిల్ నెలలో.. దివ్యంగులు వారి, ధృవీకరణ పత్రాలలో దరఖాస్తులు చేసుకోగా.. జిల్లావ్యాప్తంగా 11 "(త్రి-చక్ర) స్కూటీ" వాహనాలు మంజూరు అయ్యాయి. ఈ వాహనాల మంజూరులో.., దివ్యంగులకి విద్య అర్హత షరతులు పెట్టీ, అర్హులైన ఫ్లోర్ వాకర్ ధివ్యంగులను పక్కన పేట్టి, అర్హత లేని వారిని అధికారులు ఎంపిక చేశారు. మంత్రి, ఎంపి, కోటలో ఇది వరకే వాహనాలు పొందిన వారు ఇద్దరూ ఉంటే, మరొకరికి సదరం ధృవీకరణ పత్రనికి కాల పరిమితి లేకున్నా.. వారినీ, ఎంపిక చేయడంతో, అర్హులైన వారు నష్టపోతున్నారు. గత ఆరు నెలలుగా.. అర్హులైన దివ్యంగులు, ప్రభుత్వ కార్యాలయ చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న, పట్టించుకునే నాథుడే కరుయ్యారు. సంబంధిత అధికారుల దృష్టికి, తీసుకెళ్లిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పై అధికారులు వెంటనే ఈ సమస్యపై స్పందించి, అర్హులైన దివ్యంగులకు న్యాయం జరిగేలా, వారినీ గుర్తించి ఉపకారణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, దివ్యంగుల జాతీయ వేదిక సిద్దిపేట



జిల్లా కమిటీ అధ్యక్షుడు పర్స ఆంజనేయులు కోరుతున్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన పాంబండ పుణ్యక్షేత్రం





## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు
## దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్, చైర్మన్ రాములు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఏకశిలా పార్వతంగా పేరు పొందిన పాంబండ పుణ్యక్షేత్రంలో కన్నులపండువగా శివపార్వతుల కల్యాణంను దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్, చైర్మన్ రాములు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరహర మహాదేవ.. శంభోశంకర.. ఓం నమః శివాయ..నమః ఇలా ముక్కంటి నామస్మరణతో ఏకశిలా పర్వతం మార్మోగిందని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేకువజాము నుంచే భక్తజనంతో శైవక్షేత్రాలన్నీ కిటకిటలాడాయని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్దలతో,ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నదని అన్నారు.ఉపవాస దీక్షలతో రామలింగేశ్వర స్వామీ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.జాగరణ చేసే భక్తులు సాయంత్రం శివుని దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చారు.

# వేసంగికి సాగునీటి కొరత లేకుండా చూస్తాం



## రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు డి ఈ ఈ: రమేష్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చి 8
మంథని ప్రాంత రైతులు వేసంగి పంట సాగునీటి కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని పంటకు సరిపడా నీళ్లు ఇస్తామని ఇరిగేషన్ బోర్డు రమేష్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీళ్లు చొప్పదండి మండలం రేవెళ్ల వరకు వచ్చాయని వాటిని ఎస్ఆర్బి ద్వారా ఎస్సారెస్పీ డి 83 కాలువకు మళ్ళి ఇస్తామని అన్నారు. ప్రస్తుతం జగిత్యాల కాకతీయ కాలువ జో - 1ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని అన్నారు. జోన్ - 1 నిలిపివేస్తే రేవెల్లకు నీళు అందుతాయని అన్నారు. జగిత్యాల జోన్ టు ఓపెన్ చేసి రేవెళ్ల నుండి గుండారం చెరువుకు నీటిని తరలిస్తామని అన్నారు. గుండారం నుంచి ముత్తారం మండలం సీతంపేట వరకు మంథని మండలం ఖానాపూర్ వరకు సాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. మంథని ప్రాంత రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంథని శివారు రెడ్డి చెరువుకు కూడా మైదుపల్లి శివారులో గల డి 83 కెనాల్ ద్వారా సాగు నీటిని సరఫరా చేస్తామని ఐబి డి ఈ రమేష్ తెలియజేశారు.

# శివ భక్తులకు పండ్లు పంపిణీ



## -మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని పాంబండ పుణ్యక్షేత్రంలో పరమశివుని స్మరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు కుల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు మాజి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏకశిలా పర్వతం పాంబండ పుణ్యక్షేత్రంలో ఉపవాస దీక్ష చేపట్టిన పరమశివుని భక్తులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, జేఏసీ నాయకులు గ్యాంగ్య, మహిపాల్,తదితరులు ఉన్నారు.

# కరాటే విద్యార్థులను అభినందించిన దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ శంకరయ్య

ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 8
మార్చ్ 8 నాడు మన హైదరాబాద్ ఎల్బీనగర్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2024 కరాటే పోటీలు జరిగాయి. కరాటే మాస్టర్ బి నరేష్ ఆధ్వర్యంలో మన గండి మైసమ్మ గగిలాపూర్ నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు గండి మైసమ్మ గాగిలాపూర్ నుండి 12 మంది ఫస్ట్ ప్లేస్ ఐదు మంది సెకండ్ ప్లేస్ త్రీ మెంబర్స్ త్రోట్ ప్లేస్ మెడల్స్ స్థానాన్ని సాధించినారు. టీం ఛాంపియన్షిప్ కూడా సాధించారు. దీన్ని దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ శంకరయ్య, ఎస్సైలు రాజేష్, శేఖర్, రామ్మోహన్ ,ఈశ్వర్, కుమారస్వామి విద్యార్థులను మెడల్ వేసి సర్టిఫికెట్స్ అందజేశారు . విద్యార్థులను సీఐ శంకరయ్య అభినందించడం జరిగింది.



# శ్రీశైలం వెళ్లే యాత్రికులకు బిగ్? అలర్ట్?




౨ అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అత్యంత పుణ్య క్షేత్రాలలో ఒకటైన శ్రీశైలం మల్లన్న దర్శించుకునేందుకు మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది వాహనాలలో భక్తులు, యాత్రికలు శ్రీశైలం చేరుకుంటారు.వారి సౌకర్యం అటవీశాఖ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు చెక్పోస్టను ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు 24 గంటల వాహనాల వెళ్ళుటకు అనుమతి ఇచ్చారు.

శివరాత్రి పర్వదినం రోజున అత్యధికంగా జాగారం చేసేందుకు భక్తులు ఆసక్తి చూపుతారు. కనుక హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి మరింత రద్దీ గా ఉండటంతో పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న విషయం గమనించిన.. పోలీసులు దానిని అధిగమించేందుకు జిల్లాలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి 9: గంటల నుంచి వాహనాలను నిలుపుదల చేస్తున్నామని అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు గౌడ్ సూచించారు. తిరిగి శనివారం తెల్లవారుజామున ఉదయం 5 గంటల నుండి శ్రీశైలం వెళ్లేందుకు వాహనాలను అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ వైపు నుండి శ్రీశైలం వచ్చే వాహనాలను సైతం దోర్నాల చెక్

# జ్యోతి ఆశ్రమానికి చేయూతనందించిన (సిపిఐ) మహిళా సమాఖ్య

ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 8/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) చమన్ బస్తి లో ఉన్న , శ్రీ జ్యోతి అనాథుల, వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ (సిపిఐ ) మహిళా సమాఖ్య సందర్శించి జ్యోతి ఆశ్రమంలోని అనాధలను, వృద్ధులను అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకొని వారికి కావలసిన నిత్యవసర సరుకులు మహిళా సమైక్య సభ్యురాలు జమున అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలైన జ్యోతి ని వృద్ధ ,మహిళలను శాలువాతో సత్కరించారు . ఆశ్రమంలో జీవనం సాగిస్తున్న వారికి ఏ లోటు లేకపోయినా , కుటుంబంతో లేకుండా పోయాము అనే మనో వేదనతో బాధపడుతున్నారు అని మహిళా సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) సభ్యురాలు రత్నకుమారి మాట్లాడుతూ దయచేసి తల్లిదండ్రులని ఎవరు ఇలా ఆశ్రమాలలో వదిలివేయకండి వారి మనోవేదన వర్ణాతీతం, అక్కడ ఏ లోటు లేకపోయినా కుటుంబంతో లేకపోయమే అనే బాధ ఎక్కువగా వారిని బాధిస్తుంది, మీరు చిన్నపిల్లలప్పుడు మీ చేయి పట్టుకొని మిమ్మల్ని ఎంత అల్లారు ముద్దుగా పెంచారో గుర్తుతెచ్చుకొని, మీరు కూడా వృద్ధాప్యం వచ్చిన తల్లితండ్రులను చిన్నపిల్లల ను చూసుకున్నట్లుగా చూసుకోవాలి,ఈ రోజుల్లో కుటుంబంలో తల్లితండ్రులని సాదడమే కష్టమైన తరుణంలో 20 ,30 మంది వృద్ధులు, వికలాంగులు, మానసిక స్థిమితం లేని వారు బాత్రూం కి వెళ్లడం చేతకాని వారుఉన్నారు, అలాంటి వారిని ఎన్నో సంవత్సరాల నుండి రవి, జ్యోతి,, భార్య భర్తలు ఇద్దరూ ఈ ఆశ్రమానికి సేవలు అందిస్తున్నారు. ఆశ్రమ నిర్వాహకుడు గుండెపోటు వలన రవి చనిపోవడం జరిగినది, అప్పటినుండి ఎంతో ఓర్పుగా ఆశ్రమాన్ని జ్యోతి నడిపిస్తుంది, వారికి ఎక్కువ మంది దాతలు లేకపోవడం వలన కొద్దిగా ఇబ్బంది పడుతుంటారు, అలాగే సింగరేణి క్వార్టర్ కావడం వలన ఇరుకు ఇంటిలో రేకుల వేడికి వృద్ధులు చాలా ఇబ్బంది



పడుతున్నారు, దయచేసి కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం, అలాగే స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వీరికి స్థలము ఇప్పిచ్చి పక్కా వృద్ధ ఆశ్రమ గృహము ఏర్పాటు చేయాలని మహిళా దినోత్సవ సందర్భంగా మిమ్మల్ని కోరుకుంటున్నాము. అలాగే మన కుటుంబంలో పెళ్లిళ్లు, పుట్టినరోజులు, జరుపుకున్నప్పుడు మీకు ఉన్న దాంట్లో ఆశ్రమానికి ఆర్థిక సహాయం చేయాలని కోరుకుంటూ మీలో ఎవరికైనా తెలిసిన ఎన్ ఆర్ ఐ స్పాన్సర్ ఉంటే వారి ద్వారా సహాయం అందేలా చూడాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, భాగ్యలక్ష్మి, జమున, షమీంమ్ , లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

మహాశివరాత్రి ని పురస్కరించుకొని డిస్టిక్ 107 ఎ

రీజియన్ 2 సుల్తానాబాద్ వాసవి వనిత క్లబ్ వారు గుడి మిట్టపల్లి శివాలయంలో రుద్రాభిషేకం,ప్రసాద వితరణ,పాత బజార్ శివాలయంలో శివ కళ్యాణం లో పాల్గొని కళ్యాణము అనంతరం పండ్ల పంపిని, మంచినీరు సరఫరా,

ఒక పేద మహిళకి వంట సామాగ్రి బట్టలు వితరణ చేశారు.

ఈ కార్యక్రమానికి ఏల్లెంకి రాజన్న ఐ ఐపిఐ ,రీజియన్ చైర్ పర్సన్ అల్లంకి లింగమూర్తి, రీజియన్ సెక్రెటరీ బాదం వాని, ,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అక్కినపల్లి వాసవి సత్యం, పుల్లూరి రమేష్ కోశాధికారి ,క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పరమేశ్వరుడిని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది



-రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ అర్.అజయ్ కుమార్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈసీఐఎల్, కమల నగర్ లోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో శివనామ స్మరణతో మారు మార్మోగాయి. శివాలయాలలో నిర్వహించిన వేడుకల్లో రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ అర్.అజయ్ కుమార్ పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.అలాగే శివయ్య ఆశిస్సులతో దేశ,రాష్ట్ర ప్రజలందరూ సుఖ,సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ శ్రీనివాస్,కమిటీ సభ్యులు, ఆయా కాలనీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని బస్ డిపో వద్ద నేడు మజ్జిగ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 8

ఈకార్యక్రమం లో పాల్గొన్న మంత్రి వర్యులు శ్రీధర్ బాబు

ఉప్పట్ల శ్రీనివాస్ సంతోషిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు మంథని గోదావరి స్నానాలు చేసే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు మరియు పండ్లు అల్పాహారం పంపిణీ చేశారు.

తదనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు మహిళ దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేస్తూ ,మహిళలు నారి శక్తి గా ఎదిగి అన్ని వివిధ రంగాల్లో సత్తా చాటాలని కొనియాడారు

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా మాట్లాడుతూ మంథని కాంగ్రెస్ మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ,ఐక్యత,ప్రేమ అనురాగాల తో కాంగ్రెస్ పార్టీ కి మంథని నియోజక వర్గం లో గత ఎన్నికల్లో మరియు ఇప్పటి ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన మహిళలు ముఖ్య భూమిక నిర్వర్తించారని ,ఇక ముందు కూడా శ్రీధర్ బాబు కు వెనువెంట ఉంటూ నియోజక కార్యకలాపాల్లో ముఖ్య భూమిక పోషించే బాధ్యత లో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు.

ప్రజా సేవలో నియోజకవర్గ ప్రజల మన్నింపులు పొందుటకు ఇప్పుడు ఉన రాజకీయ వాతావరణం మహిళలకు అనుకూలంగా ఉన్నది అని ,శ్రీధర బాబు సహాయ సహకారాలు ఏళ్ల వెళ్ళ నిజాయతీ గా పని చేసే వారి వెంట ఉంటాయని ,ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనం అందరం మహిళలు నారీ శక్తి బలం ప్రత్యర్థులకు నియోజకవర్గ అభివృద్ధి చేపిచ్చి చూపించాలని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు మండల పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు మంథని ముత్తారం రామగిరి మండలాల ఎంపీపీలు మరియు యువజన నాయకులు మహిళ నాయకురాలు మాజీ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి



-చీటకోడూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మార్మోగిన శివనామస్మరణ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

శివరాత్రిని పురస్కరించుకుని జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణతో మార్మోగింది.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు.అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహాశివరాత్రి సందర్భంగా జనగామ పట్టణంలోని స్థానిక శ్రీ నగేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున ఉదయం 5 గంటల నుండి అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విలాగ్ నందు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



## వడ్లకొండలో ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం



పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి-గోవింధమాంబ అమ్మ వారి కళ్యాణోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించు కున్నారు.

అనంతరం నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.కాగా ఆలయంకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యేపల్లా పులిహోర వడ్డించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు

## కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆలయాలను దర్శించుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి /మార్చ్ 8/( ప్రజా గొంతుక ప్రతినిధి) :-

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ శివాలయాలను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి %థ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మొదటగా వెల్దండ మండలంలోని గుండాల గ్రామ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల మంచినీళ్ల బాటిల్స్ అందించడంతోపాటు భక్తులకు పండ్లను కూడా అందించడం జరిగింది.తర్వాత కల్వకుర్తి పట్టణంలోని శివాలయం రోడ్ లోని బీమా లింగేశ్వర స్వామిని దర్శించుకుని అక్కడ ఆలయానికి చుట్టూ ప్రహరీ రేకులను వేయిస్తానని ఆలయ కమిటీకి తెలియపరచడం జరిగింది.తర్వాత తలకొండపల్లి మండలంలోని గట్టిపల్లపల్లి మరియు మల్లప్పగుట్ట జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,ఉప్పల మిత్ర మండలి పూరి రమేష్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, ఉప్పల మిత్ర బృందం బుచ్చి బాబు,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వీ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు,కృష్ణ మరియు వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి ఆలయాల అభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండల ప్రజలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు.ఎంపీపీ ఎలిగేడు.



ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

ఎలిగేడు మండల ప్రథమ పౌరులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తానిపర్తి స్రవంతిమోహన్ రావు ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సన్మానం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

ఎలిగేడు మండల మహిళ ప్రజా ప్రతినిధులకు, మహిళా అధికారులకు, ముఖ్యంగా మహిళ లకు,అన్ని రంగాలలో, సమాజం లో ముందుండి నడిపించాలని అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు అందరికి ఎలిగేడు ఎంపీపీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లో,అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. ఈ కార్యక్రమంలో బెల్ట్ షాపులు మూసివేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కారుల్యక్రమంలో అంగనివాడి టీచర్లు,ఆశా వర్కర్లు,మున్సిపల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు వీరందరికీ మహిళా దినోత్సవం సందర్భంగా చైర్మన్ శాలువాలతో సన్మానించారు.వీరికి పలు బహుమానాలు అందజేశారు.చైర్మన్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలిచిన తర్వాత మొట్టమొదటగా నియోజకవర్గంలో పూర్తిగా బెల్ట్ షాపులు మూసివేతకు శ్రీకారం చుట్టడం జరిగిందనీ అన్నారు.దీనికి మహిళలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.బెల్ట్ సాపుల మూసివేతకు మహిళలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య అధికారి డా,,యశోద,మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్, తహశీల్దార్ యస్ హరికృష్ణ,కౌన్సిలర్లు కాసర్ల మంజుల,కామిశెట్టి శైలజ,సందగల్ల విజయ,బత్తుల రాజ్యలక్ష్మి,కోయ్యడ సైదులు గౌడ్,పోలోజు శ్రీధర్ బాబు, విద్యా సంస్థల చైర్మన్ ఉజ్జిని మంజుల,తంగడపల్లి ప్రధానోపాధ్యాయులు భార్గవి,వివిధ రంగాల అధికారులు,కవిత,శోభారాణి, అంగన్వాడిలు,ఆశా వర్కర్లు తోపాటు బారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో శివరాత్రి వేడుకలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

.. గద్వాల పట్టణంలోని పలు శివాలయాలలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శివరాత్రి సందర్భంగా దేవాలయాల్లో జరిగే పూజా కార్యక్రమాలు, భక్తుల అభిషేకాలు తదితర కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని శివాలయం, పి జెపి కాలనీలోని శివాలయం, పిల్లిగుండ్ల సమీపంలోని శివాలయం, వేద నగర్ లోని శివాలయం, గాంధీ చౌక్ సమీపంలోని శివాలయం ఇలా పట్టణంలోని పలు శివాలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తు దర్శనాలు చేసుకుంటున్నారు. పలువురు భక్తులు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. శివరాత్రి రోజున ఉపవాసం చేస్తూ శివ పూజలో పాల్గొనడం పుణ్యప్రదమని భావిస్తూ భక్తులు పెద్ద ఎత్తున శివాలయాల్లో జరిగే పూజల్లో పాల్గొంటున్నారు. శివరాత్రి సందర్భంగా పలు దేవాలయాలను ఎంతో సుందరంగా అలంకరించడంతోపాటు రంగురంగుల విద్యుత్ దీపాల తో దేవాలయాలను అలంకరించడం జరిగింది. ఇవి రాత్రివేళ ఈ దేవాలయాలు రంగురంగుల విద్యుత్తు బల్బుల వెలుతురులో మెరిసిపోయాయి. ఆయా దేవాలయాలకు భక్తులు శుక్రవారం తెల్లవారుజామునుంచే రావడం మొదలుపెట్టారు. కొందరు లింగార్చన, బిల్వార్చన మరికొందరు భక్తులు సకుటుంబంగా వచ్చేసి శివాలయాల్లో జరిగే అభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొత్తం మీద శివరాత్రి రోజు శివాలయాలు శివ భక్తులతో హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ శివాయ నమః అంటూ శివనామ స్మరణలతో కలకలలాడాయి.

## ప్రజాపాలన లో మహిళా ప్రాతినిధ్యం భాగస్వామ్యం గణనీయం



**మహిళా దినోత్సవ వేడుకలో కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్**

**ప్రజా గొంతుక మార్చి 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**

ములకలపల్లి మండలం లో మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురభి రాజేష్ జగన్నాధపురం పల్లెదావఖాన లో మహిళా వైద్యాదికారిని శాలువాతో సన్నానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాదికారత కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు మహిళ లే ప్రామాణికంగా అమలు చేస్తున్నారాని మహిళలకు ఉచిత బస్సు,ఐదు వందల లకే గ్యాస్ సిలిండర్ ఇతర పధకాలు మహిళల కోసమని త్వరలోనే సున్నా వడ్డీ తో మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల కై ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు.కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన శైవ క్షేత్రాలు...

రాజాపేట, మార్చి 8 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాజపేట మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తుల రద్దీతో కిటికీటలాడాయి. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుని అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సింగారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం, చల్లూరు శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతీ దేవాలయం లలో శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుర్రారం లోని బసవేశ్వర ఆలయం, బూరుగుపల్లి లోని శివాలయం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం లలో, రఘునాథపురం లోని రామస్వామి గుట్ట పైన, బేగంపేటలోని శివాలయం వివిధ గ్రామాలలో ఆలయాల్లో పూజలు జరిగాయి.

## శ్రీశైల భ్రమరాంబ సన్నిధికి శివ స్వాములు



శివ మాలాధారణ జన్మజన్మల పుణ్యఫలం...

గురు స్వామి ఐలగారి కృష్ణయ్య

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరమ శివుని పరమ భక్తులు శివ స్వాములు గురు స్వామీ ఐలగారి కృష్ణయ్య, మోత్కూర్ చెన్నయ్య గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుమూడి కట్టుకొని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి సన్నిదానానికి శివనామ స్మరణను ఆలపిస్తూ బయలుదేరారు.ఈ సందర్బంగా గురు స్వామి మాట్లాడుతూ బోలా శంకరునికి అతి పవిత్రమైన మాఘ మాసంలో 41 రోజు ఒంటిపూట భోజనంతో శివమాల ధారణ (దీక్ష) ఎన్నో జన్మల పుణ్యఫలమని అన్నారు.శరనంటి శరణంటి శ్రీశైల లింగ,మల్లికార్జున మమ్ము కాపాడవయ్యా..!! అంటూ పలువురు స్వాములు అన్నారు.శివ మాలాధారణ అతి పవిత్రంగా భావించి స్వాములను దైవంస సంభూతులుగా కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శివ స్వాములు ఉన్నారు.

## శివ్వయ్య కు తన జీవితాన్ని అంకితం చేసిన భైరి రాజేష్ స్వామి



రాజపేట మార్చి 8 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండలం లోని బేగంపేట గ్రామ సమీపంలో నెలకొన్న రామలింగాశ్వరా స్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి వేడుకలు, ఘనంగా జరిగాయి, అయితే ఇక్కడ ఒక చరిత్ర వుంది. బేగంపేట గ్రామనకి చెందిన భైరి రాజేష్ అనే యువకుడి కి 12 సంవత్సరాల వయసులో, ఇంట్లో నిద్రస్తున్న సమయం లో రాజేష్ ని చుట్టొకొని ఇక నాగుపాము అల్లుకుంది దీంతో ఇంట్లో వాళ్ళు బయపడి పోయారు, ఆ తర్వాత వాళ్ళ బావి దగ్గర గుడిని నిర్మించాలని కలలోకి వచ్చి దేవుడు చెప్పాడు, అదేవిదంగా తల్లితండ్రులు మరియు కొందరు ధతల సహకారం తో గుడిని నిర్మించారు, ఇప్పటికి ఆ నాగుపాము రాజేష్ స్వామి తో గుడి దగ్గర ఉంటుందని కొందరు భక్తులు తెలిపారు,3 సంవత్సరాలు నుండి నిత్యపూజలు నిర్వహిస్తు రాజేష్ స్వామి గుడిలో శివనామస్మరణ చేస్తూ, తన జీవితాన్ని శివుని పూజకు అంకిత: చేసుకున్నాడు, మహాశివరాత్రి కావడంతో ఉదయం నుంచే చుట్టూ పక్కల ఊరు వాళ్ళు, భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించారు, తదుపరి అన్నదానం కార్యక్రమం చేశారు రానున్న రోజుల్లో మరింత భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడం జరుగుతుంది రాజేష్ స్వామి తెలిపారు.


## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

మనోహరాబాద్ 8మార్చ్(ప్రజా గొంతుక)



మహాశివరాత్రి వేడుకలు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో అతి పురాతన దేవాలయమైన శ్రీ కాలకంటేశ్వర దేవాలయంలో మహా శివునికి రుద్రాభిషేకము,ప్రత్యేక పూజలు,పంచామృతాభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.అలాగే మండలంలోని వివిధ శివాలయాలలో సామూహిక రుద్రాభిషేకము,రుద్ర హెూమం,అభిషేకాలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.పలు శివాలయాలను విద్యుత్ దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు.శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి.

## మావోయిస్టు వ్యతిరేక పోస్టర్లు కలకలం




ప్రజా గొంతుక మార్చి 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలంలో మావోయిస్టు వ్యతిరేక పోస్టర్లు కలకలం రేపుతున్నాయి.ప్రజా ఆదివాసి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరిట మావోయిస్టులలో మహిళలు తీవ్ర అణచివేతకు గురవుతున్నారని మావోయిస్టుల చర నుండి మహిళలకు విముక్తి కల్పించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.ములకలపల్లి మండలంలోని మాదారం పూసుగూడెం జగన్నాధపురం ములకలపల్లి ప్రధాన కూడలిలో తో పాటు పలు గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు పోస్టర్లను ఏర్పాటు చేశారు అని ములకలపల్లి మండల స్థానిక ఎస్సై రాజమౌళి తెలిపారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు మార్చి 12వరకు పొడిగింపు...

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్


**ప్రజా గొంతుక పెద్దపెల్లి :**

స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా వచ్చి మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని, దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధృవపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలతో దరఖాస్తు చేయాలని, అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 – 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయ ఆఫీసు వెళల్లో సంప్రదించాలని, మార్చి 9, 10 వ తేదీలలో సెలవు దినాలలో సైతం దరఖాస్తులు తీసుకోబడతాయని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## మహా శివరాత్రి ఉత్సవాల్లో శివ పార్వతి కళ్యాణం లో పాల్గొన్న బోయిని వారి బ్రదర్స్.

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దోమ మండల గుండాల గ్రామంలో బ్రహ్మ కుమారి సమాజం వారి ఆహ్వానం మేరకు సమాజం లో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు హాజరైన వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం యజమాన్యం బోయిని చెన్నయ్య, ముదిరాజ్ బాల్రాజ్ ముదిరాజ్,తుగాపురం యాదయ్య,బోయిని వెంకటయ్య మందిరం వెంకటయ్య వీర నరసింహారెడ్డి, వెంకటయ్య శివరాత్రి రోజున ఉపవాసం అంటే తినకుండా ఉండటం కాదు, భగవాన్ నామః స్మరణ తో దేవుడికి దగ్గరవ్వడం,మన ధ్యాసంతా మన శ్వాస మీద భగవంతుని మీద ఉండటమని అన్నారు–19వ శతాబ్దంలో బ్రహ్మ కుమారి సమాజం ను రాజారాం మెహన్ రాయ్ స్థాపించి సమాజం లో మార్పుకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.– బ్రహ్మ కుమారి సమాజం సభ్యులు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించడం హర్షించదగ్గ విషయమని అన్నారు ముఖ్యంగా విద్య పరమైన, మతపరమైన సంస్కరణల ద్వారా ఎంతో మందికి మేలు జరగడం దీర్ఘకాలికమైన ఫలితాలు ఇస్తాయని జరుగుతుందని అన్నారు,గుండాల సదాశివలింగం దేవస్థానము లో శివపార్వతుల కళ్యాణోత్సవం రెండు రోజులుగా ఓరువరుగా జరిపి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, డి జగత్ రెడ్డి మందిరం వెంకటయ్య ఆవుల వెంకటయ్యకు బోయిని బాలకృష్ణయ్య శ్రీనివాస్ ఉప సర్పంచ్ లాలానాయక్ కోళ్ల వెంకటయ్య సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

శనివారం 9 మార్చి 2024

# మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలి

**– సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

మహిళల హక్కులను హరించి వేసే బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని మహిళల స్వేచ్ఛ సమానత్వం రక్షణ కోసం ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ మండల కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల సదస్సు ఐద్వా మండల నాయకురాలు కామిడి చంద్రకళ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిఐటియుజిల్లా కోశాధికారి సుంచు విజేందర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నది. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేసింది. అన్నారు శ్రమను శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదు. మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమే. కానీ బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తున్నది. పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళల చట్టాలను రద్దు చేసి పారిశ్రామికవేత్తల లాభాల కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చిందనీ విమర్శించారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింసలు బాగా పెరిగాయి. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన పనికి సమాన వేతనాలు, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు, మహిళలు పెద్ద సంఖ్యలో నిరుద్యోగంతో బాధపడటం లాంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు

ప్రజల ఐక్యతకు భంగం కల్గించే హిందూ మతోన్మాద చర్యలకు బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పాల్పడుతున్నాయని అన్నారు . మహిళలు చేస్తున్న జీతభత్యం లేని శ్రమ విలువ దేశ స్థూల జాతీయోత్పత్తిలో 3.1 శాతం ఉంది. జాతీయ స్థూల ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మహిళల కనీస అవసరాలను కూడా ప్రభుత్వాలు తీర్చడం లేదు. ఇన్ని బాధ్యతలు మోయవలసి రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనం లేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనం లేని సంరక్షణ పనులు కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటలకు పైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్రవివక్షకు, అవమానాలకు గురౌవుతున్నారు.దేశంలో నిత్యం మహిళలపై అత్యాచారం,



హింస, యాసిడ్ దాడులు, హత్యలు జరుగుతున్నాయి. మహిళా సాధికారత గురించి గొప్పలు చెబుతున్న పాలకులు పురుషాధిపత్యానికే మొగ్గు చూపుతున్నాయి. మహిళల హక్కులను హరించే వారినే మతోన్మాద బిజెపి నిసిగ్గుగా బలపరుస్తున్నది. బిల్కిస్ బానుపై అత్యాచారం చేసిన కోర్టు శిక్షించి జైలుకు పంపింది. గుజరాత్లోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం వారిని సత్ప్రవర్తన కల్గిన ఖైదీలుగా గుర్తించి విడుదల చేసి, వారిని పూల దండలు వేసి ఘనంగా ఊరేగించింది. మణిపూర్ ట్రైబల్ మహిళలను నగ్నంగా చేసి వూరేగించి ఏయమైన దుర్మార్గ చర్యకు బిజెపి ప్రభుత్వం పూనుకుంది. దేశంలో మహిళలు అభద్రతతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. మతోన్మాద మనువాదులు మహిళలపై హత్యలు, ఎ అత్యాచారాలతో చలరేగిపోతున్నారు. మహిళలు సంఘటితమై ప్రతిఘటించడం తప్ప దీనికి మరొక పరిష్కారం లేదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలను చైతన్యపరుద్దాం– పోరాటాలను ఉధృతం చేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటిద్దాం. సమానత్వం, శ్రమకు తగిన గుర్తింపును సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పర్వతం నర్సింహులు,శోభ, పద్మ, ఎల్లయ్య,రవీందర్ రెడ్డి భాగ్య లక్ష్మీ, మమత,పుష్ప,లలిత, రత్నమ్మ,బుచ్చమ్మ,సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు

# అలంపూర్ లో ఘనంగా మహా కుంభాభిషేక మహోత్సవాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అయిన అలంపూర్ లో మహా కుంభాభిషేక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం నాటికి ఐదవ రోజుకు చేరాయి, మొదటిరోజు సోమవారం నాటి నుండి ప్రారంభమైన మహా కుంభాభిషేక కార్యక్రమాలు శుక్రవారం నాటికి ఐదవ రోజుకు చేరాయి .మొదటి రోజైన సోమవారం నాడు . శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల దేవాలయాల సముదాయంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఆచార్యది రుత్విగ్వరణము, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, నాంది దేవత ఆహ్వానం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని మథనము, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు, క్షేత్రపాలక, చతు షష్టి యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల దేవత ఆహ్వానం, వాస్తు హోమం, వాస్తు పర్యాగ్ని కరణము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మహా కుంభాభిషేక రెండవ రోజు అయిన మంగళవారం నాడు చతుర్వేద పారాయణములు, మూలమంత్ర హోమములు, రుద్ర హోమములు, చండీ హోమములు, నీరాజన మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం చతుర్వేద పారాయణం, పంచసూక్త హోమములు, నీరాజనం మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మహా కుంభాభిషేక కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అయిన బుధవారం నాడు ఉదయం నుంచి చతుర్వేద పారాయణం, మూల మంత్ర హోమములు, రుద్ర హోమములు, చండీ హోమములు, సాయంత్రం పంచసూక్త హోమములు, మూలమంత్ర హోమములు, నీరాజన మంత్ర పుష్ప, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగవ రోజైన గురువారం చతుర్వేద పారాయణం, మూలమంత్ర హోమములు, రుద్ర హోమములు, నీరాజనా మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజైనా శుక్రవారం నాడు ఎంతో ఘనంగా మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలుఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య లతోపాటు ఆలయ పూజారులు



,పాలకమండలి సభ్యులు, సేవా సమితి సభ్యులు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మహా కుంభాభిషేక కార్యక్రమాల సందర్భంగా వందలాదిగా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తూ శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం తో పాటు భక్తులు ఈ మహా కుంభాభిషేక కార్యక్రమాలను కనులారా తిలకిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలతోపాటు వనపర్తి. కర్నూలు, రాయచూరు జిల్లాల పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివస్తున్నారు. హైదరాబాద్, అటు కర్ణాటక ప్రాంతం నుంచి సైతం భక్తులు స్వామి అమ్మవారి దర్శనం కోసం వచ్చి వెళుతున్నారు. మహాశివరాత్రి రోజున శుక్రవారం నాడు భక్తుల రాక బాగా పెరిగిపోయింది. దేవాలయ ప్రాంగణాలు భక్తులతో నిండిపోయాయి. స్వామి అమ్మవారి దర్శనాలకు వచ్చిన భక్తులు క్యూ లైన్ లో దర్శనాలకు వెళ్లారు.

# సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం

**కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

ప్రజా గొంతుక న్యూస్/ ములుగు ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ములుగు గిరిజన ప్రాంతంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో గిరిజనుల అక్షరాస్యత శాతం 49% శాతంగా ఉందని గిరిజన మహిళలో 39 శాతంగా ఉందని 100కు 100% గిరిజనులలో అక్షరాస్యత శాతం పెంచడమే ముఖ్య ఉద్దేశంగా గిరిజన యూనివర్సిటీని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ కోసం 889.07 కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని తెలంగాణ ప్రాంతంలో ఉన్నత విద్య యొక్క ప్రాముఖ్యత మరియు నాణ్యతను మెరుగు పరచడానికి ఇదొక సువర్ణ అవకాశమని తెలిపారు.

2024- 25 విద్యా సంవత్సరం నుంచి ప్రస్తుతం ఏర్పాటు చేసిన జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభించడం జరుగుతుందని స్థానిక యువత యూనివర్సిటీలో ప్రవేశం కొరకు దరఖాస్తులు సమర్పించి ప్రవేశం పొందవలసిందిగా కోరారు. ఈ యూనివర్సిటీలో 35% ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం సీట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

త్వరలోనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడానికి సన్నాహాలు చేయాలని యూనివర్సిటీ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనుల కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరమని ములుగు ప్రాంతం ముఖ్యంగా టూరిజం హబ్ గా మాత్రమే ఉందని యునివర్సిటీ ఏర్పడుతూ టూరిజం తో పాటు ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పడుతుందని అన్నారు. గిరిజన యూనివర్సిటీలో 35 శాతం సీట్లు గిరిజన విద్యార్థుల కోసం కేటాయించడం జరిగిందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక గిరిజన యువత ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.



ములుగు జిల్లా అనేక టూరిజం ప్రాంతాలతో ఉందని దేశం నలుమూలల నుంచి సందర్శకులు పర్యటకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతం పై ఎక్కువ దృష్టి పెట్టి మరింత అభివృద్ధి చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు.

యూనివర్సిటీ ఏర్పాటుతో స్థానిక గిరిజన యువతకు విద్య ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షబరిష్, ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా,అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, మాజీ ఎం పి సీతారాం నాయక్, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, తుకారాం పోరిక ( కంట్రోలర్ %ఉ% ఎగ్జామినేషన్),

డా.వంశీ కృష్ణ రెడ్డి ( ఓ ఎస్ డి ), హనుమంత రావు ( యూనివర్సిటీ ఇంజనీరింగ్), డా.సంజయ్ కుమార్ శర్మ ( డైరెక్టర్ ఐ టి), అభిషేక్ కుమార్ ( డిప్యూటీ రిజిష్టర్)

మహమ్మద్ అలీ బెగ్ ( సిస్టం అనాలసిస్ట్ ), సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ గట్టు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసిన...

**– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శ్రీ శివగట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం గ్రామంలో అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం కోసం రూ,10 లక్షల రూపాయల నిధులకు నూతనంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అభివృద్ధి చెందాలని శ్రీ శివ గట్టు మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వారన్నారు గ్రామంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద 10లక్షల రూపాయల సిసి రోడ్లకు శంకుస్థాపన చేశామని అదేవిధంగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని వారన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, కొప్పుల రవి పల్లె ఓదెలు చిలుక హారికంత్, పల్లె రాంరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్, చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, మధ్యల గణేష్, రాజయ్య, స్వామి, నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కడుపులోనే పసి గుడ్డును చంపేస్తారా?

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



తెలిసి తెలియని యుక్త వయస్సులో
ప్రేమ మైకంలో మునిగి తేలుతూ
తమకు తామే హీరో హీరోయిన్లుగా
ఊహల్లో మునిగి తేలుతూ,,,
రోజంతా చెట్టా పట్టాలు వేసుకొని
పబ్బుల వెంట,పార్కుల వెంట
తిరుగుతూ
మత్తు మైకంలో తనువు అర్పించి
ఆనందంగా ఉల్లాసంగా విహరిస్తూ
నీవు లేకుంటే నేను లేను అనేవాడు,,,
కోరిక తీరిన వెంటనే నిన్ను
వదిలేశాడు
క్షణిక సుఖం కోసం చేసిన తప్పుకు
వాడి రూపాని
నీ కడుపులో మోస్తూ బాధపడుతూ
నికృష్టమైన జీవితం
గడుపుతున్నావా,,,
వాడు చేసిన ఘోరమైన మోసాన్ని
నిలదీయకుండా మౌనంగా ఉన్నావు
నువ్వు చేసిన తప్పుకు నాకు
జన్మనివ్వకుండా
అబార్షన్ అనే శిక్ష వేసి నన్ను
చంపేసినావు,,,
పెద్దలు చెప్పిన వినిపించుకోకుండా
ప్రేమ ముసుగులో ఇంత పాపం
చేశారు
మీరు చేసిన తప్పులకు నాకు శిక్ష
వేస్తారా
ఇదెక్కడి ఘోరం ఓ ప్రేమ
పిశాచులారా
మానవత్వాన్ని మరిచి రాక్షసులుగా
ప్రవర్తిస్తున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న..

**– సిఐ సుబ్బారెడ్డి**

ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల మండలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య వారిని శాలువాలతో సన్మానించినరు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**ఉపవాస దీక్షలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**పెద్ద తుప్రా గ్రామం లో శివయ్యకు సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ రాంరాజ్**

ప్రజా గొంతుక : రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఆర్ఆర్ గౌడ్



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.ఓం నమో శివాయ అంటూ శివనామస్మరణలతో మార్మోగాయి. రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని పెద్ద తుప్రా గ్రామం లో శివాలయం, శంషాబాద్ మండలం పెద్ద తుప్రా గ్రామం లో శివరాత్రి పర్వదినం సందర్భంగా లిమ్స్ హాస్పిటల్ ఎం డి డాక్టర్ రాంరాజ్ సతీసమేతంగా శైవ క్షేత్రాలను దర్శించుకోవడంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. సతీ సమేతంగా స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదానంలో పాల్గొన్నారు.డాక్టర్ దంపతులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పాటు గ్రామాలలోని దేవాలయాలలో తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలు చేరుకొని స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శివరాత్రి సందర్భంగా ఆలయాలలో వేద పండితులు అభిషేకాలు, అర్చనలు,రుద్రాభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం విశేష పూజలు చేశారు.భక్తులు ఉపవాస దీక్షలతో శివయ్య మొక్కులు తీర్చుకున్నారు.శైవ క్షేత్రాలు భక్తజనసంద్రంగా మారాయి.రాత్రి జాగరణ భక్తులు భజనలు చేశారు.ఆలయాల నిర్వాహకులు దేవాలయాలను విద్యుత్ దీపాలు ,మామిడి తోరణాలు ,పూలదండలతో అత్యంత సుందరంగా అలంకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు.నాయకులు,కార్యకర్తలు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవుని దర్శించుకోవడం ఆనందంగా ఉంది



**– జాతీయ కార్యదర్శి కరాటే కళ్యాణి యాదవ్**

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో మహాశివరాత్రి సందర్భంగా జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేసి అనంతరం మాట్లాడుతూ,, పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద దేవస్థానం మా కులదైవం అయినటువంటి శ్రీ మల్లికార్జున దేవుని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అఖిలభారత మహాసభ జాతీయ కార్యదర్శి కరాటే కళ్యాణి యాదవ్ సినీ నటి ప్రముఖ సినిమా టీవీ నటి శ్రీ ఆదిభట్ల శ్రీ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు అఖిల భారతీయ యాదవ మహాసభ నేషనల్ జనరల్ సెక్రెటరీ సోషల్ ఆక్టివిస్ట్ హిందూ యాక్టివేషన్ ఆశీస్సులతోని ఈ ప్రాంతంలోని రైతుల పంటలు బాగా పండాలి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ గడ్డం బన్నీ, గొర్రెల కాపలా సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తాత రాజు యాదవ్.కుమారస్వామి యాదవ సంఘం జాతీయ కార్యదర్శి కత్తర్ల రాజు యాదవ్ ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.